తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కలెక్టరేట్ ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం



చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త: తన భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని, తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినా తనను అధికారులు నిర్లక్ష్యంగా చూస్తున్నారని, మీరే న్యాయం చేయాలని కోరుతూ ఓ రైతు సోమవారం కలెక్టరేట్ ఎదుట శరీరంపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. వి.కోట మండలంకు చెందిన రాఘవేంద్ర అనే రైతు తన భూమిని తన సోదరులు ఆక్రమించుకున్నారని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని పలుమార్లు రెవెన్యూ అధికారులను కలసి ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. ఈ పరిస్థితులో సోమవారం కలెక్టరేట్ ఎదుట శరీరంపై తెచ్చుకున్న కిరోసిన్‌ను పోసుకుని ఆత్మహత్యాయత్నంకు పాల్ప డటంతో అక్కడే విధుల్లో వున్న పోలీసులు సత్వరం స్పందించి రాఘవేంద్ర ఆత్మహత్యా యత్నంను అడ్డుకుని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# తిరుపతి సభ రద్దు

**ఈనెల 12కి మార్పు**

**విశాఖ ప్రమాదంతో రాత్రి ప్రకటించిన సిఎం బాబు**





తిరుపతి, జూన్ 8ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు తిరుపతిలో మంగళవారం నిర్వహించాల్సిన నమ్మకం ,అభివృద్ధి, సంక్షేమం బహిరంగ సభ ఆఖరునిమిషంలో రద్దయ్యింది. ఈ సభ ప్రాధాన్యతతో శనివారం సాయంత్రం నుండి అధికార యంత్రాంగ తీవ్రస్థాయిలో శ్రమిస్తూ ఆదివారం రాత్రికి వేదికలను సిద్ధంచేసినా, సోమవారం రాత్రి వరకు కూడా పనులు సాగుతూనే ఉన్నాయి.ఇదేసమయంలో సోమవారం మధ్యాహ్నం విశాఖపట్నంలోని స్టీల్‌ప్లాంట్‌లో పెద్ద ప్రమాదం జరిగి తొమ్మిదిమంది కార్మికులు కాలి ప్రాణాలు కోల్పోయారు.పెద్దసంఖ్యలో కార్మికులు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనతో తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం చంద్రబాబునాయుడు విజయోత్సవ సభను డిసిఎం పవన్‌కల్యాణ్, బిజెపి చీఫ్ మాధవ్‌తో మాట్లాడి రద్దు చేసుకున్నారు. సోమవారం రాత్రి 9గంటలకు ఈ నిర్ణయం వెల్లడించారు. దీంతో తిరుపతిలో మంగళవారం సభ రద్దయ్యింది. ఈనెల 12వతేదీ తిరిగి సభను నిర్వహించాలని ఆలోచనచేస్తున్నట్లు తెలుస్తున్నా మరీ పరిస్థితులు ఎలా ఉంటాయనేది చూడాల్సిందే. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలు అమలుతీరు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించామని విస్తృతంగా ప్రచారం చేసుకోవడానికి తిరుపతిలో మంగళవారం ఎన్‌డిఎ పార్టీల నేతలు బహిరంగ సభ జరగాల్సి ఉన్న విషయం విదితమే. ఈ సభ రద్దుతో అటు అధికారయంత్రాంగం, భద్రత కోసం వచ్చిన పోలీసులు తిరిగి వారివారి ప్రాంతాలకు వెళ్ళారు.

# ఒకనాటి ఆధ్యాత్మిక నిలయం : నేడు వివాదాలకు ఆలవాలం

**శ్రీకాళహస్తి నియోజకవర్గం శివాలయాలకు నిలయం. అలాగే ఆశ్రమాలకు నెలవు. మళయాళ సద్గురు ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన వ్యాసాశ్రమానికి వందేళ్ళు. త్వరలో వందెళ్ళ పండగను జరుపుకోనుంది.ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన ఈ ఆశ్రమం గత పాతికేళ్ళుగా దారి తప్పింది. ఆధ్యాత్మిక చింతన కనుమరుగైంది.ఇక్కడ కుటుంబపాలన సాగుతుంది. ధార్మిక భావంతో భక్తులు సమర్పిస్తున్న కానుకలను భక్తి ముసుగులో కుటుంబ సభ్యుల ఇష్టారాజ్యంగా మారింది.ఆధ్మాతికి చింతన కనుమరుగైంది. ఆశ్రమ ఆస్తుల్ని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా 'పీఠాధిపతి కుటుంబసభ్యులు అమ్ముకునే పరిస్థితి చోటు చేసుకుంది. మహోన్నత ఆశయంతో ఏర్పాటు చేసిన ఆశ్రమం నేడు వివాదాలకు నిలయంగా మారింది.కలెక్టర్లలచే పరిశీలన, రాష్ట్రపతికి ఫిర్యాదులు, సాధుపరిషత్‌చే ఆందోళనలు ఇలా ఆశ్రమం వీధికెక్కింది.**



ఏర్పేడు ఆశ్రమంలో ధ్యాన మందిరం

(ప్రభాతవార్త - శ్రీకాళహస్తి)

ఒక నాడు ప్రపంచంలోనే 'వ్యాసాశ్రమం అంటే' ఆధ్యాత్మికధృవ తారగా వెలుగొందిన 'మలయాళ సద్గురు' ఆశ్రమం. ఇక్కడకు దేశ విదేశాల నుంచి ప్రతినిధులు,ఓ వైపు ఆధ్యాత్మిక చింతన మరో వైపు సామాజిక సేవతో విరాలజిల్లిన 'వ్యాసాశ్రమం నేడు'ఆరోపణలకు ఆలవాలంగా మారింది. మహిళా విద్య అటకెక్కింది. సాధువులు లేరు. ఆశ్రమం ముద్రించే పత్రిక కాలం చెల్లింది, ఎవరికైనా ప్రవేశం ఉండే ఆశ్రమం నేడు ఎవ్వరికి అనుమతి లేక గేట్ల వద్ద కాపలాతో జాగే పరిస్థితి. భక్తి భావంతో ఎంతటి వారైనా మలయాళ సద్గురు కాళ్ళపై పడే రోజులు పోయి నేడు రాష్ట్రపతికి ఫిర్యాదులు అందే పరిస్థితి. సాధువు ల్లేరు.మహిళా విద్య లేదు. దేవాదాయశాఖ నిబంధనలు లెక్కచేయని పరిస్థితి ఆశ్రమానికి భక్తులు సమర్పించిన కానుకులతో కొనుగోలు చేసిన భూములను అమ్ముకుంటున్నారనే ఆరోపణలు, సాధువుల పాలన స్థానంలో కుటుంబవ్యవస్థ పరిపాలిస్తుందనే ఆరోపణలు. సమాధానం చెప్పలేని స్థితిలో పీఠాధిపతి. సాక్షాత్తు సాధుపరిషత్‌యే మీడియాకు పీఠాధిపతితీరుపై అభ్యంతరం చెప్పటం గమనించదగ్గ విషయం. కనబడని సేవా భావం ఇలా పలు అంశాలకు సంబంధించి నేటి నుంచి ధారావాహికం . . .

# తోతాపురి రైతుకు గిట్టుబాటు ధర

**కేజీకి రూ.15 చెల్లించాలని మామిడి రైతులు డిమాండ్- కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా**



చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త: ఈ మామిడి సీజన్‌లో తోతాపురి మామిడికి కేజీకి రూ.15 చెల్లించాలని మామిడి రైతులు డిమాండ్ చేశారు. మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట పలు రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి మామిడి రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ తోతాపురి మామిడి ధరలు గత వారం రోజులుగా భారీగా పతనం అయ్యాయని, ధరలు పతనం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి సీజన్ ప్రారంభం అయినప్పటికీ జిల్లాలోని పలు గుజ్జు పరిశ్రమలు రైతుల నుండి మామిడిని సేకరించడం లేదని, జిల్లాలో ప్రస్తుతం 2 గుజ్జు పరిశ్రమలు మాత్రమే రైతుల నుండి మామిడిని తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నాయన్నారు. జిల్లాని అన్ని గుజ్జు పరిశ్రమలు రైతుల నుండి మామిడి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీ ప్రస్తుతం తోతాపురి మామిడి కేజీని రూ.4 నుండి రూ.5కు మాత్రమే కొనుగోలు చేస్తున్నాయని, ఈ మామిడిని ఫ్యాక్టరీలకు విక్రయించడానికి రైతులు రోజుల తరబడి ఫ్యాక్టరీల ఎదుట పడిగాపులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ధ్వజమెత్తారు. 2026 సంవత్సరం మామిడి సీజన్ ప్రారంభం అయినప్పటికీ మామిడి రైతు సంఘాల ప్రతినిధులు, మామిడి రైతులతో చర్చలు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. జిల్లాలోని మామిడి రైతులు, సంఘాల ప్రతినిధులతో చర్యలు ఎనిర్వహించచి పెట్టుబడి ఖర్చులను నిర్ణయించి ప్రతి ఏడాది వరుస నష్టాలతో కుదేలవుతున్న మామిడి రైతులకు ఈ ఏడాది అయినా తోతాపురి మామిడి పెట్టుబడి ఖర్చు కేజీ రూ.18గా నిర్ణయించి ఈ మేరకు రైతులకు ధర చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని గుజ్జు పరిశ్రమలను ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది తోతాపురి మామిడి కేజీకి ప్రభుత్వం పెట్టుబడి ఖర్చు రూ.7 నిర్ణయించిందని, గత ఏడాది తోతాపురి మామిడి కేజీకి ఈ ప్రభుత్వమే రూ.12 నిర్ణయించి చెల్లించేలా చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది తోతాపురి మామిడికి ప్రభుత్వం నిర్ణయించిన కేజీ రూ.7ను సైతం ఎక్కడా చెల్లిచడం లేదని రైతు నాయకులు ఆరోపించారు. ప్రతి గుజ్జు ఫ్యాక్టరీ వద్ద మామిడి ధరల బోర్డును ఏర్పాటు చేయాలని, జిల్లా స్థాయి అధికారులతో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలుమార్లు డిమాండ్ చేసినా ఫలితం లేదని సత్వరం ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. జిల్లాలో జూన్ నెల ప్రారంభమైన కొన్ని గుజ్జు పరిశ్రమలు ఇప్పటికీ రైతుల నుండి మామిడి కొనుగోలు చేయడం లేదని కలెక్టర్ సత్వరం అలాంటి ఫ్యాక్టరీలతో చర్చించి మామిడి కొనుగోలుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే జిల్లాలో ఉపాధి హామీ పథకంను మామిడి పంటకు అనుసంధానం చేస్తే రైతుకు కొంత మేరకు న్యాయం జరుగుతుందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మామిడి పంటను సైతం బీమా పథకంలో చేర్పించి బీమా వర్తింపుకు చర్యలు తీసుకోవాలని, రైతులకు డిజిటల్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని, మామిడి రైతుకు 50 శాతం సబ్సిడీతో ఎరువులు, పురుగుల మందులు, పనిముట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మామిడి సంఘాల నాయకులు మునీశ్వర్‌రెడ్డి, ఉమాపతి, హేమలత, సంజీవరెడ్డి, బెల్లంకొండ శ్రీనివాసులు, ఉమాపతి నాయుడు, చెంగల్రాయరెడ్డి, త్యాగరాజులురెడ్డి, మోహన్‌రెడ్డి, జయదేవయ్య, పెద్ద సంఖ్యలో మామిడి రైతులు పాల్గొన్నారు.

# నీట్ అవకతవకలు

**కేంద్ర విద్యాశాఖ మంత్రి సత్వరం రాజీనామాకు డిమాండ్**

**చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన**




నీట్ పరీక్ష అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

చిత్తూరుహెల్త్, జూన్ 8 ప్రభాతవార్త: నీట్ పరీక్షల నిర్వహణలో వైఫల్యానికి ప్రధాన కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రదాన్ సత్వరం రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట సోమవారం నీట్ ప్రవేశ పరీక్షల అవకతవకలను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి నిర్లక్ష్యం కారణంగా నీట్ పరీక్షా ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని ఆరోపించారు. నీట్ పరీక్షా ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో పరీక్షలకు కష్టపడి సిద్ధమై హాజరైన విద్యార్థులకు తీరని అన్యాయానికి గురైతే ఎలాంటి కష్టం లేకుండా పరీక్షలకు హాజరై కొంత మంది నీట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు తెచ్చుకోవడం దారుణమని ధ్వజమెత్తారు. నీట్ పరీక్ష లీకేజీ బాధ్యులపై సత్వరం చర్యలు చేపట్టాలని, ప్రధానంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రదాన్‌ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భగత్‌రవి, అక్బర్, మసుద్, దుర్గప్రసాద్, వివేక్, రూపేష్, సలీమ్, తేజ, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

**రంగునీళ్ల ప్రవాహంతో**

# కలుషితమవుతున్న అరుణానది..!

**డైయింగ్ ఫ్యాక్టరీలపై కానరానీ పర్యవేక్షణ**

**బోరుబోవుల్లో రంగునీరు సరఫరా**

**రోగాల బారిన ప్రజలు .. కమీషన్ మత్తులో అధికారులు**





నారాయణవనంలో డ్రైనేజీ నుంచి ప్రవహిస్తున్న రంగునీళ్లు
రంగునీళ్లతోకలుషితమైనా అరుణానది

నారాయణవనం, జూన్ 8 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలో డైయింగ్ ఫ్యాక్టరీలను నడుపుతున్న వ్యక్తులు యధ్దేచ్ఛగా రంగునీళ్లను కాలువల ద్వారా విడుదల చేసి అరుణానదిలో కలిపేస్తున్నారు. ప్రధానంగా నారాయణవనంలో రెండు డైయింగ్ ఫ్యాక్టరీలు, 1,2 వార్డుల్లో మరో మూడు డైయింగ్ ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. డైయింగ్ ఫ్యాక్టరీలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా మరమగ్గ యంత్రాల ద్వారా తయారు చేసు దుస్తులకు రంగునీళ్లను అదుతుంటారు. ఇలా వస్త్రాలకు రంగులు వేసిన తర్వాత ఆ నీటిని ధర్జాగా మురికికాలువల్లో వదిలేయడంతో దుర్వాసనతో పాటు చుట్టుపక్కల పబ్లిక్ బోర్లలోను రంగునీళ్లు కలుస్తున్నది. ఈ నీటిని త్రాగడం వల్ల ప్రజలు అనేక రకాల రోగాల భారిన పడుతున్నారు. ప్రధానంగా కీళ్లనొప్పులు, బాడీ పెయిన్ వంటి రోగాల భారిన చాలామంది ప్రజలు అవస్థలు పడుతున్నారు. రంగునీళ్లను కాలువల్లో వదలడంతో చివరకు అరుణానదిలో కలుస్తున్నది. అరుణానదిని ఆనుకొని సముదాయం, కీళగరం, వెత్తలతడుకు గ్రామాలకు చెందిన రైతుల భూముల్లో పంటసాగు చేసిన పంట పండడం లేదని వాపోతున్నారు. భూగర్భజలాల్లోకి చేరి అరుణానదిని ఆనుకొని వున్న గ్రామాల రైతుల భోర్లలో ఈ నీరు సరఫరా అవుతున్నది. వాస్తవానికి డైయింగ్ ఫ్యాక్టరీలను నడిపే వ్యక్తులకు తప్పకుండా అధికారుల నుంచి అనుమతి అవసరం. అయితే నారాయణవనం మేజర్ పంచాయతీలో సుమారు 5 డైయింగ్ ఫ్యాక్టరీలు నడుస్తున్నప్పటికి ఇందులో ఒకటి,రెండు డైయింగ్ ఫ్యాక్టరీకు తప్పక మిగిలిన వాటికి అనుమతి లేదని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ప్రధానంగా పంటసాగు చేస్తే సక్రమంగా పండకపోవడంతో రైతులు సాగు చేయడం నిలిపిస్తేన్నారు. ప్రతిసారి పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారులకు ఇచ్చే కమీషన్‌తో పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**సొంత నియోజకవర్గంలో ఎంఎల్‌సిపై వేటుతో**

# కూటమి ఎమ్మెల్యేలలో గుబులు !

**-బాబు జాబితాలో నెక్ట్సెవరో!?**



ప్రభాతవార్త-తిరుపతి: కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లతరువాత పార్టీలో ప్రక్షాళనకు విజనరీ నేత,సిఎం చంద్రబాబునాయుడు కఠిన నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులేస్తున్నారు. మాట వినని, పార్టీకి చెడ్డపేరు తీసుకువచ్చే...ప్రజలకు అందుబాటులో ఉండని...తమ పనులు చక్కబెట్టుకుని తమ వారికి పదవులు ఇప్పించుకున్న నేతలపై ఇప్పుడు చర్యలకు సిద్ధమయ్యారు. ఇందుకు తాజా నిదర్శనంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పం లో నమ్మిన విశ్వాస పాత్రుడుగా,బాబుకు విధేయుడుగా వ్యవహరించిన ఎంఎల్‌సి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను ఇన్‌చార్జి పదవి నుంచి తొలగించడంతో చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన కొందరు ఎమ్మెల్యేలలో గుబులు మొదలైంది.తొలి నుండి ఎమ్మెల్యేలకు నిర్ధేశం చేస్తున్న బాబు మాటలు బేఖాతర్ చేస్తున్నారు. దీంతో ఆయన స్వయంగా చర్యలుకు సిద్దమయ్యారనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది.అంతేగాక సొంత నియోజక వర్గంలో అక్రమాలకు పాల్పడిన నాయకులపై కేసులు పెడతానని హెచ్చరించడంతో భయం ప్రారంభం అయ్యింది.ఎంఎల్‌సి శ్రీకాంత్ అక్కడి సీనియర్లను విస్మరించారని, వర్గాలను ప్రోత్సహించారని కొందరు నేతలు ఆదివారం మంగళగిరి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఫిర్యాదు చేశారు. దీనివల్ల నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి కొంత క్షీ ణించిందని సర్వేల ద్వారా గుర్తించారు. దీంతో అక్కడికి అక్కడే శ్రీకాంత్ ను బాధ్యతల నుంచి తప్పించి, అనంతపురానికి చెందిన శ్రీకాంత్ ను ఇన్‌చార్జిగా నియమించారు. లోకేశ్ కు సన్నిహితుడైన శ్రీకాంత్ 2023 ఎన్నికల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గంలో టిడిపి తరఫున పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తరువాత ఆయన నిబద్ధతను మెచ్చి చంద్రబాబు కుప్పం పార్టీ బాధ్యతలు అప్పగించారు. అయినా ఆయన వైసిపి వారితో లాలూచీ పడ్డారని, కొందరికి పరోక్షంగా సాయం చేస్తున్నారని ఆరోపణలు రాగానే చంద్రబాబు విచారణచేసి తక్షణం చర్యలు తీసుకోవడం సంచలనంగా మారింది. దీనితో చంద్రబాబు సీఎం అయిన తొలిరోజు నుంచి హెచ్చరిస్తున్నా మారని కొందరిలో ఆందోళనే ప్రారంభ మయ్యింది. 2029 ఎన్నికల్లో కూడా కూటమి అధికారంలోకి రావాలంటే మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలని, ప్రజలకు దగ్గర కావాలని పలు రకాలుగా దిశానిర్ధేశం చేస్తూ హెచ్చరిస్తున్నారు. అయినా కొందరు ప్రజలను పట్టించుకోకుండా పక్క రాష్ట్రాలలో స్వంత వ్యాపారాలు చూసుకుంటున్నారు. కొందరు చెన్నై, కర్ణాటకకు ఇసుక, గ్రావెల్, గ్రానైట్ అక్రమ రవాణా చేస్తున్నారు. దీనిపై రోజూ పత్రికలు మీడియాలో వార్తలు వస్తున్నాయి. రెండు జిల్లాలలో కలసి ఆరు మంది ఎమ్మెల్యేలపై పలు ఆరోపణలు వస్తున్నాయి. కొందరిని వ్యక్తిగతంగా పిలిచి మాట్లాడినా మార్పు రాలేదు. ఇదిలా ఉండగా చిత్తూరు, తిరుపతి జిల్లాల ఇంచార్జి మంత్రులు, పార్లమెంటు అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు, నామినేటెడ్ పదవులలో ఉన్న వారి పట్ల కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. తిరుపతిలో సీనియర్ నేతలను పక్కన బెట్టి పార్టీకి పనిచేయని వారు, తిరుపతితో సంబంధం లేని వారికి పార్టీ పదవులు ఇచ్చారన్న అసంతృప్తి కనిపిస్తోంది. పైగా వైసిపి నేతల ఆరోపణలు ఖండించే దిక్కు కూడా లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపద్యంలో కొందరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉందంటున్నారు. కొందరికి తిరిగి నామినేటెడ్ పదవులు రాకపోవచ్చని అంటున్నారు. ఈనెలాఖరులోపు రెండు జిల్లాలకు చెందిన కొందరికి నామినేటెడ్ పదవులు, పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. మంగళవారం తిరుపతిలో జరుగుతున్న రెండేళ్ళసంక్షేమ సదస్సులోనూ చంద్రబాబు కీలక ప్రకటన చేసినా ఆశ్చర్యపోవలసిందేమీ లేదని పార్టీలో చర్చమొదలైంది.

# సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కారం - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కుసుమకుమారి ఇతర అధికారులు ప్రజల నుండి సమస్యలపై



అర్జీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారంను వేగంగా అందించడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 241 అర్జీలు కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు జిల్లా నలుమూలల ప్రజల నుండి సమస్యలపై 241 అర్జీలు అందాయి.

# ఎన్నికల్లో బూత్‌లెవల్ ఏజెంట్లదే కీలక పాత్ర: ఎమ్మెల్యే గురజాల

చిత్తూరురూరల్, జూన్ 8 ప్రభాతవార్త:
ఎన్నికల్లో బూత్‌లెవల్ ఏజెంట్లదే కీలకపాత్ర అని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. సోమవారం చిత్తూరు సంతపేటలోని జిజేఎం సుఖీభవ కళ్యాణమండపంలో చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూత్‌లెవల్ ఏజెంట్లకు, డివిజన్, గ్రామకమిటీ అధ్యక్షులకు, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జీలకు ఎన్నికల కమీషన్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) శిక్షణ కార్యక్రమంకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ రూపొందించిన బిఎల్ఏల బుక్‌లెట్‌ను ఏజెంట్లకు పంపిణీ చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థులకు విజయంలో ఏజెంట్లదే కీలక పాత్ర అని, బూత్‌స్థాయిలో దొంగ ఓట్లను సమర్థవంతంగా అడ్డుకోవడం, మన పార్టీ సానుభూతిపరుల ఓట్లు అన్ని పోలయ్యేలా చూసుకోవడం ఏజెంట్ల బాధ్యత అన్నారు. ప్రస్తుతం ఎన్నికల కమీషన్ క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్ సర్వేలో బూత్ పరిధిలో దొంగ ఓట్లను తొలగించే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని, ఇదే సమయంలో పార్టీ సానుభూతిపరులు ఓట్లు నష్టపోకుండా చూడాలన్నారు. సర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో



అవగాహన పెంచుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో డివిజన్, యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జీలు ఎంతో కీలకంగా పనిచేయాలని, ఓటర్ల జాబితా విషయంలో అప్రమత్తంగా వుండాలని తెలిపారు.

**ఎన్ని అడ్డంకులు వచ్చినా రోడ్ల విస్తరణ ఆపను: ఎమ్మెల్యే**

నగరంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ అభివృద్ధి పనుల విషయంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, జిల్లాలోనే కాక బయట ప్రాంతాల్లోని వారు సైతం చిత్తూరులో జరుగుతునన రోడ్ల అభివృద్ధిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మరో రెండు వారాల్లో హైరోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని, పలమనేరు రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేస్తామని, నగరంలో అన్ని రోడ్లను విస్తరించి అభివృద్ధి చేయడమే తన ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ విషయంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఇబ్బందులు సృష్టించినా ముందుకే వెళ్లానన్నారు. ఇప్పటికే అభివృద్ధి చేసిన రోడ్లలో స్థానిక ప్రజల సహకారం మరువలేనిదని, ఇదే తరహాలో ప్రజలకు నచ్చజెప్పి ఒప్పించి రోడ్ల విస్తరణ చేపడతామన్నారు. చిత్తూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సర్ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర, మార్గదర్శకాలు, అధికారులతో సమన్వయం ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు పురిమిట్ల కుమారి, చుడా చైర్‌పర్సన్ కఠారిహేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మెన్ త్యాగరాజన్, సురేంద్రకుమార్, కాజూరు బాలాజీ, మోహన్ రాజ్, రాజేష్‌కుమార్‌రెడ్డి, అముద, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయించండి సారూ !!



కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త
కుప్పం పట్టణం సోమయ్య వీధి ప్రాంతంలోని రోడ్డులో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కుప్పం పబ్లిక్ స్కూల్ నుంచి వచ్చే ఈ మార్గం పల్లపు ప్రాంతంలో ఉండడంతో పాటు వాహనదారులు వేగంగా వాహనాలు నడుపుతున్నారన్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికితోడు ఈ రోడ్డు చాలా ఇరుగ్గా ఉండడం, రోడ్డు పక్కన డ్రైనేజ్ కాలువలు తెరిచి ఉండడంతో ప్రమాదాలు జరిగితే కాలువల్లో సైతం పడే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నల్లబ్యాడ్జీలతో విఆర్వోల నిరసన



వి.కోట, జూన్ 8 ప్రభాతవార్త
కర్నూలు సచివాలయ విఆర్వో మహ్మద్ హుసేన్ పని ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడంతో వి.కోట మండలంలో పనిచేస్తున్న విఆర్వోలు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న విఆర్వో, విఆర్ఎ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పని ఒత్తిడి తగ్గించాలన్నారు. సంబంధం లేని శాఖల పనులనుంచి రెవెన్యూ సిబ్బందిని తప్పించాలన్నారు. అనంతరం తహశీల్దార్ సూర్య ప్రకాష్ నాయక్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో విఆర్వోలు, విఆర్ఎలు పాల్గొనా న్నరు.

## పరిశ్రమల వారీగా యువతకు జాబ్‌మేళా

### - ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్



కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త
సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పంలో ఉన్న నిరుద్యోగ యువతకు త్వరలో పరిశ్రమల వారీగా జాబ్‌మేళా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎపిఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఇందుకు గాను నిరుద్యోగ యువతీ యువకులు కుప్పం తెదేపా కార్యాలయంలో ఉన్న జననాయకుడు పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. సిఎం చంద్రబాబు చొరవతో ఇప్పటికే కుప్పానికి భారీ పరిశ్రమలు వచ్చాయన్నారు. మున్ముందు మరిన్ని పరిశ్రమలు సైతం వస్తాయన్నారు. ఈ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. యువత కూడా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం



రామకుప్పం, జూన్ 8 ప్రభాతవార్త
మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత_ంగా ఉండాలని విజలాపురం పిహెచ్‌సి వైద్యులు పూజిత, సాయిశ్రీ కోరారు. సోమవారం విజలాపురంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్త పడితే మలేరియా నివారణ సాధ్యమవుతుందన్నారు. ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎ బాలు, ప్రమీళ, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్ల్లు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం ప్రకృతి వ్యవసాయంతో బాగు

### - ఎఎంసి చైర్మన్ జిఎం రాజు



కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త
ప్రకృతి వ్యవసాయ పంటల ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మార్కెట్‌యార్డులో జరిగిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయ సాగును ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సిఎం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి తగు సలహాలు, సూచనలు అందించాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావానికి గురికాకుండా నవధాన్యాల సాగు, బీడు భూముల్లో డ్రాప్ ప్రూఫింగ్ మోడల్, అర్ధచంద్రాకార పద్ధతి, అంతర పంటలసాగు విధానాలపై రైతులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ వల్లభ, ఎన్ఎఫ్ఎఫ్, ఎఫ్ఎంటి, ఐసిఆర్‌పిలు, బిఆర్‌సి యజమానులు పాల్గొన్నారు.

## రైతులకు రాగిసాగుపై శిక్షణ.. కిట్లు పంపిణీ




వి.కోట, జూన్ 8 ప్రభాతవార్త
మండలంలోని సుద్దలకుప్పం గ్రామంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ వర్సిటీ అధ్వర్యంలో రైతులకు రాగి సాగుపై శిక్షణ కల్పించారు. శాస్త్రవేత్త శాంతిప్రియ, అగ్రనమిస్ట్ డాక్టర్ సరళలు మాట్లాడుతూ రాగి సాగుపై మెళకువలు వివరించారు. ఎఒ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలని కోరారు. అనంతరం ఎస్సీ రైతులకు రాగి మినీ కిట్లు, స్ప్రేయర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఒ అప్పోజి, కార్పోరేషన్ డైరెక్టర్ ర ంగనాథ్, టిడిపి మండల అధ్యక్షుడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రనాయుడు, పిఎసిఎస్ చైర్మన్లు హరినాథ్‌రెడ్డి, నారాయణస్వామి, ఆర్ఎస్‌కె సిబ్బంది స్వాతి, భవ్య,జయశ్రీ, రైతులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు..కంట్రోల్‌రూం ఏర్పాటుకై వినతి




కుప్పం, జూన్ 8ప్రభాతవార్త
కుప్పం పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రోడ్లలో సిసి కెమెరాలు, కంట్రోల్‌రూం ఏర్పాటుచేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీకి కౌన్సిలర్లు జిమ్‌దాము, సురేష్ వినతిపత్రం అందించారు. గతంలో 2019కు ముందు కుప్పంలోని అన్ని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి కంట్రోల్‌రూరం ద్వారా పర్యవేక్షించేవారన్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల కెమెరాలు పనిచేయడం లేదని, నిర్వహణ సైతం కొంత లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉమాపతి, గంగమ్మగుడి డైరెక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## తహసిల్దారుకు సన్మానం



పెనుమూరు, జూన్ 8 ప్రభాతవార్త:
పెనుమూరు తహసిల్దారుగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన లోకేశ్వరీని సోమవారం తహసిల్దారు ఛాంబర్‌లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దినేని రుద్రయ్యనాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు తహసిల్దారుతో మాట్లాడుతూ మండల పరిధిలో రెవెన్యూ పరమైన సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని, మండల పరిధిలో భూవివాద సమస్యలు అధికంగా వున్నాయని, వీటిని పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి పూనుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తలారి రెడ్డప్ప, ఎన్ఎస్ నాయుడు, పోతునేని రామచంద్రనాయుడు, గుర్రప్పనాయుడు, శ్రీనివాసచౌదరి, చెర్లోపల్లి గోపాల్ నాయుడు, మురళీనాయుడు, పంగులూరు కిషోర్‌నాయుడు, వేణునాయుడు, గంగాధరం, తాళ్మూరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే మానసిన ఉల్లాసం



పెనుమూరు, జూన్ 8 ప్రభాతవార్త:
యోగా సాధనతోనే మానసిక ఉల్లాసం, ప్రశాంతత వుంటుందని ఎంపడిఓ నీలకంఠేశ్వరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగాంధ్ర ప్రిపరేషన్‌లో భాగంగా సోమవారం సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ నీలకంఠేశ్వరరెడ్డి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఐదు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం వుంటుందని, ఈ కార్యక్రమానికి ట్రైనర్లుగా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు వ్యవహరిస్తారని, ప్రతి ఒక్కరు యోగాను దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ఢిల్లీబాబు, బిడిఓలు

## జనసందోహం..నడుమ అమ్మవారి జలధి

పలమనేరు, జూన్ 8 ,ప్రభాతవార్త :



మండల కేంద్రం గంగవరంలో గత మూ డు రోజులుగా జరిగిన గంగమ్మ జాతర సోమవారం ఉదయం అమ్మవారి జలధి కార్యక్రమంతో ముగిసింది. ఈ నేపథ్యంలో అమ్మవారి జలధి ఉత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా తరలిరావడం విశేషం. అమ్మవారి సేవ కొరకు తమిళనాడు, కర్ణాటక, పలమనేరు పరిసర ప్రాంతాల గ్రామస్థులు, ప్రజలు దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో వస్తుంటారు. అమ్మవారి శిరస్సును ఆలయం నుంచి గ్రామ పుర వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్ళి పొలిమేరల్లో జలధి కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భారీ బాణాసంచాతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అమ్మవారి జలధి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



కాణిపాకం, జూన్ 8 ప్రభాతవార్త:
ప్రతి వ్యక్తి నిరంతరం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం ఈఓ కె.పెంచల కిషోర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21న జరుగనున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవస్థానంలో సోమవారం నుండి యోగాంధ్ర సన్నాహక అభ్యసన కార్యక్రమాలను సోమవారం స్థానిక ఆస్తాన మండపంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి వ్యక్తి నిరంతరం ఒత్తిడితో సతమతమవుతున్నారని యోగా ద్వారా ఒత్తిడిని జయించవచ్చునని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ యోగాన్ని అభ్యసించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈఓ పెంచల కిషోర్ సూచించారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 12న కాణిపాకం దేవస్థానం మాఢా వీధుల్లో సుమారు రెండు వేల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు దేవస్థానం ఆస్తాన మండపంలో ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా అభ్యసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది తప్పక హాజరుకావాలని ఈఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్ క ఓదండపాణి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొనా న్నరు.

## సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



చిత్తూరురూరల్, జూన్ 8 ప్రభాతవార్త:
చిత్తూరునగరపాలక సంస్థ పరిధిలోని 5వ వార్డు కామేశ్వరనగర్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ భూమిపూజ చేసారు. సోమవారం ఉదయం కామేశ్వరనగర్ మొదటిక్రాస్‌లో రూ. 20లక్షలతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డుపనులను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలసి పూజలు చేసి ప్రారంభించారు. రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించి, స్థానిక మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొనగా మిగిలిన వీధులకు సిమెంట్‌రోడ్డు వేయాలని కోరారు. దశల వారిగా సిమెంట్‌రోడ్డు వేయిస్తామని హామి ఇచ్చారు. అనంతరం స్థానికంగా వున్న శనీశ్వరస్వామి ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమీషనర్ నరసింహప్రసాద్, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, నియోజకవర్గ పరిశీలకులు పురిమిట్లకుమారి, నాయకులు రాజేష్‌కుమార్‌రెడ్డి, అముద, వెంకటేష్‌యాదవ్, నరేష్, పచ్చయప్ప, గోపాల్, శ్రీనివాసులు, అరుణ కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్: 01రూరల్(సిటిఆర్): సిమెంట్‌రోడ్డుపనులు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, స్థానికనాయకులు

## మొగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



పలమనేరు రూరల్, జూన్ 8 ప్రభాతవార్త :
శ్రీ మొగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7:3ర్య0 నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ ధర్మకర్త ఎం. బి. విజయకుమార్ నాయన వారు సోమవారం తెలిపారు. ఆలయ సాంప్రదాయపకరం ఆలయ అర్చకులు గంగాధరం గురుకుల. రెడ్డప్ప గురుకుల. అష్టోత్తర గురుకుల. సోమేశ్వర గురుకుల. ఆలయం శుభ్రపరిచి ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బలిజిపల్లి. టేకుమంద. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. జిల్లాలోని పలమనేరు. చిత్తూరు. బైరెడ్డిపల్లి. కుప్పం. జిల్లా గార్జిల్లా అన్నమయ్య జిల్లా. బాలాజీ జిల్లా. రాష్ట్రముగా రాష్ట్రం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి. సోమవారం కాడముతో ముగిలేశ్వర స్వామి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది. ఆలయ ఇన్స్పెక్టర్ శరవణ. మధు. బాలాజీ. భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు. ఆలయం తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రేపు ఐటిఐ కళాశాలలో మెగా జాబ్ మేళా

శాంతిపురం, జూన్ 8 ప్రభాతవార్త
మండలంలోని తుమ్మిశి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 10వతేది మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శేషారెడ్డి తెలిపారు. టెన్త్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు 18ఏళ్లు నిండిన యువతీ యువకులు అర్హులన్నారు. అమరరాజా గ్రూప్, షాహీ ఎక్స్‌పోర్ట్స్, హిండాల్కో, పెడరల్ కంపెనీ, ఐఆర్, స్కైబర్ డైనమిక్స్, పెర్ట్, విప్రో, కియా మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. విద్యార్థులు బయోడేటా, విద్యార్హతల ధృవపత్రాలు, ఆధార్ నకలు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో తప్పక హాజరు కావాలన్నారు.

## విఆర్‌ఓ మృతిపై నల్లబ్యాడ్జిలతో నిరసన



గుడిపాల, జూన్ 8 ప్రభాతవార్త:
కర్నూలు జిల్లా వెంకయపల్లి విఆర్‌ఓ మహ్మద్ హుస్సేన్ ఉన్నత స్థాయి అధికారుల వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడటంతో సోమవారం గుడిపాల తహసిల్దారు కార్యాలయ సిబ్బంది తహసిల్దారు కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఆర్‌ఓ సంఘ నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉద్యోగులపై పెరుగుతున్న ఒత్తిడి, ఇబ్బందులు ఈ పరిస్థితులను దారి తీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మద్ హుస్సేన్ మృతికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో విఆర్‌ఓ సంఘ అధ్యక్షులు జస్వంత్, విఆర్‌ఓలు, సర్వేయర్లు, విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి బ్రిడ్జిలపై మట్టి దిబ్బలను తొలగించరా...!

## పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు

## ప్రమాదపు అంచులో బ్రిడ్జిలు

నారాయణవనం, జూన్ 8 ప్రభాతవార్త :

పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండల నుంచి అరుణానదిపై నిర్మించి వున్న బ్రిడ్జిలపై ఏళ్ల తరబడి పేరుకుపోయిన మట్టి దిబ్బలను తొలగించాలని స్థానిక ప్రజలతో పాటు వాహనచోదకులు కోరుతున్నారు. పుత్తూరు నుంచి ఊతుకోట వరకు అరుణానది బ్రిడ్జిలను నేషనల్ హైవే అధికారులు నిర్మించారు. బ్రిడ్జిలను నిర్మించిన తర్వాత నేషనల్ హైవే అధికారులు వాటి బాగోగుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో నారాయణవనం, పిచ్చాటూరు మండలాల వద్ద వున్న బ్రిడ్జిలు మరమ్మతు గురై వున్నది. దీనికి కారణం బ్రిడ్జిలపై పేరుకు పోయిన మట్టి దిబ్బలను తొలగించడం మరిచిపోవడంతో వర్షం కురిస్తే చాలు బ్రిడ్జిపైనే నీళ్ల నిలిచిపోతున్నది. ఇలా వర్షపునీరు బ్రిడ్జిపైపే నిలిచిపోవడం వల్ల మట్టి దిబ్బలపై చెట్లు మొలుస్తున్నది. దాంతో పాటు బ్రిడ్జిపై అక్కడక్కడ తారు లేచిపోవడం, సిమెంట్ పెళ్లలు లేచి పోయింది. పుత్తూరు నుంచి నాగలాపురం వరకు ఉన్న



అరుణానది బ్రిడ్జిలపై పేరుకుపోయిన మట్టి దిబ్బలను తొలగించకపోతే ప్రమాదం తప్పదని స్థానికులు భావిస్తున్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి పేరుకు పోయిన మట్టి దిబ్బలను తొలించాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## ఓటరు జాబితా సవరణలో

# ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

**- సుగుణమ్మ**



తిరుపతి, జూన్ 8 ప్రభాతవార్త:

ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే ప్రయత్నం జరుగుతోందని టిడిపి మహిళా నాయకురాలు సుగుణమ్మ తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, పేరు లేకపోతే లేదా వివరాలలో పొరపాట్లు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సవరణలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని సుగుణమ్మ పేర్కొన్నారు. యువత, మహిళలు, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసిన వారు ఓటరు నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఇంటింటికి వచ్చే బూత్ లెవల్ అధికారులకు ప్రజలు సహకరించి సరైన వివరాలు అందించాలని, పారదర్శకమైన ఓటరు జాబితాల రూపకల్పనకు అందరూ సహకరించాలని సుగుణమ్మ కోరారు. ఈరోజు కార్యక్రమం లో కో క్లస్టర్ ఇంచార్జి కంకణాల రజనీకాంత్ నాయుడు ,అధ్యక్షుడు మునిచంద్ర ,వార్డ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు, యూనిట్ కో యూనిట్ బూత్ కో బూత్ ఇంచార్జి పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండికి 60 వినతులు

తిరుపతి, జూన్ 8 ప్రభాతవార్త:



ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండ కార్యక్రమానికి 60 వినతులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా పలువురు వినియోగదారులు విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 ,1800 425 155333కు కాల్ చేయడం ,వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం, ఎస్పీడీసీఎల్ చాట్ బోట్ ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## ఘనంగా అమినినేని మధు జన్మదిన వేడుకలు

తిరుపతి రూరల్, జూన్ 8 ప్రభాతవార్త:



టిడిపి సీనియర్ నేత, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అనుచరుడు అమినినేని మధు జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం నుంచి ప్రారంభమైన ఈ వేడుకలు మొత్తం చంద్రగిరి నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగాయి. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి ఆయనను ఘనంగా సత్కరించారు. కొందరు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అమినినేని మధు చేస్తున్న కృషి ప్రశంసనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు చెరుకుల పరందం యాదవ్, బిల్డర్ కూరపాటి నాగమోహన్ రెడ్డి, మదన్, నవీన్, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

# సొత్రియం భూములను సాగు చేస్తున్న గిరిజనులకు ఇవ్వాలి




వరదయ్యపాలెం, జూన్ 8, ప్రభాతవార్త

గిరిజనులు సాగు చేస్తున్న భూముల్లో పారిశ్రామిక వ్యర్థాలను కుమ్మరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని. కొత్త తాసిల్దార్‌కు సిపిఐ ఆధ్వర్యంలో వికేఆర్వై కాలనీ గిరిజనులు వినతి పత్రం అందజేసారు. సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండల కొత్త తాసిల్దార్‌కు సిపిఐ ఆధ్వర్యంలో వికేఆర్ కాలనీ గిరిజనులు చిన్నపాండూరు పాదిరి కుప్పం రెవెన్యూలోని భూములను కాపాడాలని గిరిజనులు సాగు చేసుకున్న భూములు గిరిజనులకే సాగుకు అనుమతి ఇవ్వాలని గిరిజనులపై దౌర్జన్యం చేస్తూ భయం బ్రాంతులకు గురి చేస్తున్న గిరిజనుల సాగు చేసుకున్న భూములలో పారిశ్రామిక వార్థాలను కుమ్మరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజనులకు రక్షణ కల్పించాలని సిపిఐ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి ఆమ్బాకం చిన్నిరాజు డిమాండ్ చేశారు. వరదయ్యపాలెం మండలంలో గతంలో తాసిల్దారుగా పనిచేసిన సుధీర్ అవినీతి అక్రమాలకు పాల్పడి అనర్హులు స్థానిక ఇతరులకు అవకాశం కల్పించడం వల్ల గిరిజనులపై దాడులు పెరిగాయని గిరిజనులు సాగు చేస్తున్న భూములను కొంతమంది రెవెన్యూ అధికారులతో దురాక్రమనకు పాల్పడ్డారని దీనిని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు అడ్డుకొని భూములను కాపాడారని కొత్తగా వచ్చిన తాసిల్దార్ దృష్టికి తీసుకు పోవడం జరిగింది. సోత్రియ భూములలో అక్రమంగా సాగుచేసిన పుచ్చ గుమ్మడి కాయలను స్వాధీనం చేసుకుని వేలం వేస్తామని క్షత్రియ భూముల అక్రమంగా కట్టడాలు కట్టిన వారిపై చర్య తీసుకోవడానికి నోటీసులు ఇస్తామని గిరిజనులపై దౌర్జన్యం చేసిన దాడి చేసిన వారిపై మండల ఎగ్జిక్యూటివ్గా మెజిస్ట్రేట్గా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని గతంలో ఉన్న తాసిల్దార్ సుధీర్ పై గిరిజనుల ఆరోపించారు. గిరిజనులు కమ్యూనిస్టు నాయకులు గట్టిగా అడిగితే నాకు వీకేఆర్వై కాలనీ ఒకటే కాదు మండలమంతా చూడాలని అంటూ మీ వీఆర్వోనే అక్కడ ఇల్లు కట్టి బాడికిచ్చాడని మీ విఆర్ఏలు సోత్రం భూములు లీజులు తీస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని గట్టిగా కోరగా మేము చేసేది ఇంతే మీకు దిక్కున చోట చెప్పుకోండి అని దుర్మార్గంగా వ్యవహరించారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. అర్జీ తీసుకున్న తాసిల్దారు శివరామ సుబ్బయ్య గిరిజనులు ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో జరిగింది వద్దని ఇకమీదట గిరిజనులకు ఎలాంటి నష్టం జరగకుండా వారిపై ఎలాంటి దౌర్జన్యాలు జరగకుండా చూస్తానని వారు సాగు చేస్తున్న భూములు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారు సాగు చేసుకోవడానికి అవకాశం కల్పించే విధంగా మాట్లాడుతానని గిరిజనులు ఎలాంటి భయాలకు లోను కావద్దని ఏం జరిగినా నా దృష్టికి తీసుకుని వస్తే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి ధనుంజయ శెట్టి, రైతు సంఘం నాయకులు ధనుంజయ నాయుడు, రవి, గిరిజన సంఘం నాయకులు చెల్లమ్మ, వెంకటేష్, మారయ్య, శివ ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులకు కోనేటి సుమన్‌కుమార్ ఘన స్వాగతం

నారాయణవనం, జూన్ 8 ప్రభాతవార్త :



వ ం ం గ ళ వా ం ం తి ం ప తి లో ని దామినేడులో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న ప్రజా దర్బార్ కార్యాక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాదవ్‌లు హాజరుకానున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం తిరుపతికి చేరుకున్న చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఇంచార్జీ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, విద్యుత్‌శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్‌లను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, నారాయణవనం జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించారు.

# అధికారులకు ఫైవ్‌స్టార్ మెనూ.. విద్యార్థులకు నో ఫుడ్ ?

## కాన్వొకేషన్ ఏర్పాట్లపై ఎస్ఎఫ్ఐ విమర్శలు



తిరుపతి విద్య, జూన్ 8 ప్రభాత వార్త

ఎస్వీయూ లో ఈ నెల 10న నిర్వహించనున్న కాన్వొకేషన్ సందర్భంగా విద్యార్థుల పట్ల యాజమాన్యం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. సర్టిఫికెట్లు అందుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించకుండా, అధికారులు , అతిథుల కోసం మాత్రం ప్రత్యేక విందు ఏర్పాటు చేయడం అన్యాయమని వారు విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, సహాయ కార్యదర్శి వినోద్, వర్సిటీ కార్యదర్శి నరసన్న మాట్లాడుతూ కాన్వొకేషన్ కార్యక్రమం విద్యార్థులు చెల్లించిన ఫీజులతోనే నిర్వహిస్తున్నప్పటికీ వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం విఫలమైందని పేర్కొన్నారు. కాన్వొకేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి వివిధ జిల్లాలు, ప్రాంతాల నుంచి వస్తారని, అలాంటి వారికి కనీసం ఒక పూట భోజనం కూడా ఏర్పాటు చేయకపోవడం విచారకరమని అన్నారు. మరోవైపు అధికారులతో పాటు దాదాపు 1,500 మంది అతిథులకు వివిధ రకాల ఖరీదైన వంటకాలతో ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. ఈ ఏడాది కాన్వొకేషన్‌కు 2,713 మంది విద్యార్థులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి కనీసం తాగునీటి బాటిళ్లు అందజేస్తారా లేదా అన్న అంశంపై కూడా స్పష్టత లేదని విమర్శించారు. విద్యార్థుల కోసమే నిర్వహించే కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారులకు మాత్రమే ప్రత్యేక సదుపాయాలు కల్పించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులను సంప్రదించినప్పటికీ సంతృప్తికరమైన సమాధానం లభించలేదని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. ఉపకులపతి టాటా నరసింగరావు అందుబాటులో లేరని, రిజిస్ట్రార్ భూపతి నాయుడు విద్యార్థులకు భోజన ఏర్పాట్లపై స్పష్టమైన హామీ ఇవ్వలేదని పేర్కొన్నారు. కాన్వొకేషన్ కార్యక్రమంలో అధికారులతో పాటు విద్యార్థులకు కూడా భోజన సదుపాయం కల్పించాలని, లేకపోతే విద్యార్థుల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.

# కార్వేటినగరంలో కళ తప్పిన బ్రహ్మోత్సవాలు

**బోసిపోయిన విద్యుత్‌లైట్లు**

కార్వేటినగరం, జూన్ 8 ప్రభాతవార్త:

బ్రహ్మోత్సవాలల్లో విద్యుత్‌లైట్లు, కటౌట్‌లు సక్రమంగా అమర్చక కార్వేటినగరంలో కళ తప్పినట్లు అయ్యిందని పలువురు విమర్శిస్తున్నారు. గతంలో కార్వేటినగరంలో నలభై అడుగుల బొమ్మలు పదిసెట్లు ఏర్పాటు చేయగా ఈ బ్రహ్మోత్సవాలకు 10అడుగుల బొమ్మలు మాత్రమే అమర్చడం గమనార్హం. విద్యుత్ తీగలకు అక్కడక్కడ కొక్కీలు పెట్టి చేతులు దులుపుకున్నారు. అలా పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మెండుగా వుంది. ఏదైనా ప్రమాదం సంబంవించిన ట్రిప్పుఅవ్వక పోవచ్చని పలువురు అంటున్నారు. గత సంవత్సరం 400ఫోకస్‌లైట్లు ఏర్పాటు చేయగా ప్రస్తుతం 150కే పరిమితం అయినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై టి.టి.డి. ఎలక్ట్రికల్ ఎఇ, డిప్యూటీ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియాల్సి వుంది. బ్రహ్మోత్సవాలకు 10లక్షల వరకు అయ్యే ఖర్చు సుమారు 3లక్షలు కూడా అయ్యేటట్లు లేదని పలువురు విమర్శ. బ్రహ్మోత్సవాలకు ప్రచారం కూడా లేదని తెలుస్తుంది. గతంలో ఆటోలకు మైకులు అమర్చి మండాలాల్లోని గ్రామాల్లో పర్యటించి సమాచారం తెలియపర్చేవారు. ప్రస్తుతం బ్రహ్మోత్సవాలు జరుగుతున్నట్లు స్థానిక ప్రజలకే కరపత్రాలు ఇవ్వలేదని చెబుతున్నారు. గత మూడు నెలలు క్రితం ఆలయ అధికారి మృతి చెందారు. టి.టి.డి నిర్లక్ష్యం కారణంగా ఇంత వరకు ఆ పోస్టును భర్తీ చేయలేదని పలువురు వాపోతున్నారు. స్థానికంగా టెంపుల్ ఇన్స్‌పెక్టర్ లేకపోవడంతో సిబ్బంది కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. బ్రహ్మోత్సవాలలో స్వామివారు ఊరేగింపులో భాగంగా స్వామివారిని నెమ్మదిగా తీసుకెళ్ళాలని, స్వామివారు పరుగులు తియనీయకుండా అదుపు చేయాల్సిన బాధ్యత సెక్యూరిటీ ఆఫీసర్‌కు వుందని పలువురు అంటున్నారు. కాగా టి.టి.డి. అధికారులు కార్వేటినగరం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంపై దృష్టిసారించి మెరుగైన విద్యుత్‌లైట్లు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకొని, టెంపుల్ ఇన్స్‌పెక్టరును నియమించాలని పలువురు కోరుతున్నారు.

# తిరుపతి డివిజన్

## కూడళ్ళు, డివైడర్లను పరిశుభ్రంగా ఉంచండి...

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి...**

తిరుపతి కార్పొరేషన్, జూన్ 8 ప్రభాతవార్త:



నగరంలోని ప్రధాన కూడళ్ళు, డివైడర్ల వద్ద చెత్తచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా సోమవారం ఉదయం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, గాంధీ విగ్రహం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రధాన కూడళ్ళు, డివైడర్ల మధ్య పిచ్చి మొక్కలు, చెత్తచెదారం ఎక్కువగా ఉందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే ఎండిపోయిన మొక్కలను తొలగించి, ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు. రోడ్లపైన ఉన్న చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, కాలువల్లో చెత్త తొలగించాలని సూచించారు. ప్రకాశం పార్కు వెనుక వేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శానిటరీ సూపర్ వైజర్ సుమతి, పారిశుధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా.!

**ఎంఎల్ఏ పులివర్తి నాని**



రామచంద్రాపురం, జూన్ 8 ప్రభాతవార్త:

చంద్రగిరి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. సోమవారం గోకులాపురంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని, అనుప్పల్లి హెచ్‌డబ్ల్యు సమీపంలో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం అనుప్పల్లి కో యూనిట్ ఇన్‌చార్జ్ బండి విజయ్‌కుమార్ రెడ్డి కుమారుని జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి కట్టుబడి వున్నామన్నారు. తెలుగుదేశం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను కలిగివుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, మాజీ ఎంపిపిలు తానికొండ కేశవులు నాయుడు, బింధుమాదవి, నాయకులు రావిళ్ళ గిరి, జెడి జగన్, పంతల చిట్టిబాబు, ప్రకాష్ యాదవ్, గజ్జెల మహేష్ రాయల్, తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, ఆవుల సిద్దయ్య, సోమశేఖర్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం



తిరుపతి విద్య జూన్ 8 ప్రభాత వార్త

యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాలను పరిరక్షించుకోవడంతో పాటు ఒత్తిడిని అధిగమించి ప్రశాంతమైన జీవనాన్ని గడపవచ్చని యోగా నిపుణులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా టీటీడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగఆరోగ్యానంద కార్యక్రమం సోమవారం శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించారు. టీటీడీ ఆదేశాల మేరకు జూన్ 7 నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థినులు, అధ్యాపకులు సూర్య నమస్కారాలు, వివిధ యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా యోగా నిపుణులు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం పొందేందుకు యోగా ఉత్తమ మార్గమని తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీటీడీ నిర్వహిస్తున్న యోగాఆరోగ్యానంద కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. జూన్ 21 వరకు ప్రతిరోజూ నిర్వహించే యోగా సాధనలో విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది చురుకుగా పాల్గొని ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు.

## 14 నుంచి పరాశారేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు

నారాయణవనం, జూన్ 8 ప్రభాతవార్త :



ఈనెల 14వ తేది నుంచి 24వ తేది వరకు నారాయణవనంలో వెలసిన టిటిడి అనుబంధ ఆలయం చంపకవల్లీ సమేత పరాశారేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుందని ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. 14వ తేది ఆదివారం సాయంత్రం అకురార్పణ, గణపతిపూజ, 15వ తేది సోమవారం ఉదయం 6నుంచి 7గంటలకు ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభ వాహనం, 16న ఉదయం స్నపన తిరుజనం, రాత్రి సింహవాహనం, 17న రాత్రి హంసాహనం, 18న శేషవాహనం, 19న నందివాహనం, 20న గజవాహనం, 21న రథోత్సవం, 22న అశ్వవాహనం, 23న ఉదయం నటరాజవాహనం, రాత్రి రావణేశ్వరవాహనం, 24వ తేది బుధవారం ఉదయం త్రిశూలస్నానం, రాత్రి ధ్వజావరోణంతో ముగుస్తుందన్నారు. అయితే 22వతేది సోమవారం రాత్రి 7నుంచి8గంటల వరకు కళ్యాణోత్సవం జరుగుతుందని, పాల్గొనే వారు 500 రూపాయాలు చెల్లించాలన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank Together we can
తిరుపతి ఐఎస్‌మహల్ శాఖ (6163)
సెల్: 9629977235, 8125459924

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు తెలియజేయడమేమనగా మీరు మా బ్యాంకు వద్ద బంగారు నగలు తాకట్టు పెట్టి పొందిన ఋణమును తిరిగి చెల్లించలేదు. పలుమార్లు నోటీసులు పంపిననూ బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది. **11.06.2026** వ తేదీ లోపు బకాయిలు,ఇతర ఛార్జీలను చెల్లించి తనఖా వుంచిన సెక్యూరిటీలను తిరిగి పొందగలరు. లేనియెడల బ్యాంకు శాఖ ఆవరణంలో **తేది:12.06.2026 సా.4.00గం॥లకు** లేదా బ్యాంకు నిర్ణయించిన ఏదేని తేదీలలో వేలం వేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు.

| క్ర. నెం. | ఖాతానెం. | ఋణగ్రహీత పేరు & చిరునామా | బంగారు బరువు (గ్రాములలో) | బకాయి మొత్తం చార్జీలతో రూ. |
|---|---|---|---|---|
| 1 | 180312802241 | నరేష్ చింతగుంట,తండ్రి సి.రామమూర్తి,ఇ.నెం. 11-149, ముత్తునగర్, తిరుచానూరు, తిరుపతి | 44.00 | 229183.14 |

తిరుపతి, తేది: 08.06.2026 సం॥ బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంకు

## ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న
# ముగ్గురు మహిళా నిందితుల అరెస్టు

- రూ.3.5 లక్షల విలువైన 32 గ్రాముల డైమండ్ గోల్డ్ నెక్లెస్ స్వాధీనం
- ప్రత్యేక పోలీసు బృందం చాకచక్యంతో కేసు త్వరితగతిన ఛేదన
- నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలింపు
- ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాపై ప్రత్యేక నిఘా




పాకాల, జూన్ 8, ప్రభాతవార్త

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు పాకాల మండల పరిధిలో ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణికుల బ్యాగులు, హ్యాండ్ బ్యాగుల నుండి బంగారు ఆభరణాలు అపహరిస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పాకాల పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తును పాకాల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. చిన్న గోవిందు పర్యవేక్షణలో ఎస్ఐ తరుణ్, డబ్ల్యూఎస్ఐ నాగ మంజుల ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం చేపట్టింది. దర్యాప్తులో భాగంగా నిందితుల కదలికలను గుర్తించిన ప్రత్యేక బృందం ఈ నెల 7వ తేదీన సాయంత్రం 6.00 గంటలకు శంఖంపల్లి ఫ్లైఓవర్ క్రింద ముగ్గురు మహిళా నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసింది. అరెస్టు చేయబడిన నిందితులు జి. దివ్య (31), బి. రాధిక (38), బి. మేరీ (33)గా గుర్తించబడ్డారు. వీరంతా చిత్తూరు జిల్లా పరిధికి చెందినవారని పోలీసులు తెలిపారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో, వారి వద్ద నుండి కేసుకు సంబంధించిన సుమారు 32 గ్రాముల బరువున్న డైమండ్ గోల్డ్ నెక్లెస్ చైన్‌ను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఆభరణం విలువ సుమారు రూ.3.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించామన్నారు. మహిళా ప్రయాణికులే లక్ష్యం ప్రాథమిక విచారణలో నిందితులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకొని, రద్దీని ఆసరాగా తీసుకుని వారి బ్యాగుల్లోని విలువైన బంగారు ఆభరణాలను అపహరిస్తూ వచ్చినట్లు వెల్లడైంది. కేసును అత్యంత త్వరితగతిన ఛేదించి, నిందితులను అరెస్టు చేయడంతో పాటు దొంగిలించిన ఆభరణాన్ని రికవరీ చేసిన ఎస్ఐ తరుణ్, డబ్ల్యూఎస్ఐ నాగ మంజుల, ప్రత్యేక పోలీసు బృందాన్ని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ వారు అభినందించారు.

## మహనీయుల ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయం - ఎమ్మెల్యే



విజయపురం, జూన్ 8 ప్రభాతవార్త:

రాజ్యాంగ సృష్టికర్త స్వర్గీయ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, భారతరత్న స్వర్గీయ నందమూరి తారక రామారావు తదితర మహనీయుల ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం విజయపురంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఎన్టీ రామారావు కాంస్య విగ్రహాల ఆవిష్కరణకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇళ్ళత్తూరు గ్రామంలోఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీ రామారావు కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని మహనీయులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, ఎంపీపీ లక్ష్మీపతి రాజు, నగరి వ్యవసాయ మార్కెటింగ్ ఛైర్మన్ రాజమ్మ, పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు, స్థానిక నాయకులు బాలసుబ్రహ్మణ్యం రాజు, వేణుగోపాల్‌నాయుడు, సుధానాయుడు, శివయ్య నాయుడు, గుణభూషణమ్మ, శివలింగం, మురళి, కపిల్, ఏళుమలై, కొండూరు దాము, హరికృష్ణ, ప్రవీణ్‌రాజు, ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు గోవిందస్వామి, సెల్వం, గోపి, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేబీఆర్ పురం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



పుత్తూరు రూరల్, జూన్ 8 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం పరిధిలోని కేబీఆర్ పురం గ్రామంలో సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. గ్రామ వీఆర్ఏ గోవిందస్వామి ఉదయం సుమారు 8 గంటల సమయంలో కేబీఆర్ పురం బీసీ కాలనీ సమీపంలోని ఎ వినాయకస్వామి ఆలయం వద్ద పళ్లిపట్టు-కేబీఆర్ పురం రహదారిపై ఉన్న వంతెనపై ఓ గుర్తు తెలియని వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నట్లు గమనించారు. వెంటనే గ్రామ ఇన్‌చార్జి వీఆర్వో ఎస్.దామోధరంకు సమాచారం అందించారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతుడు సుమారు 50 నుంచి 55 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. అయితే అతని పేరు, చిరునామా తదితర వివరాలు తెలియరాలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పుత్తూరు అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, ఎస్ఐ నాగేంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. మృతుడి మరణానికి గల కారణాలు, వ్యక్తిగత వివరాలు తదితర అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పుత్తూరు పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరారు. 9440796728 నంబర్‌ని సంప్రదించాలని తెలిపారు.

## తల్లికి వందనం ప్రతిభకు సన్మానం

పుత్తూరు రూరల్, జూన్ 8 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పుత్తూరు శాఖ ఆధ్వర్యంలో సంఘ భవనంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచన విద్యార్థులకు సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి ప్రోత్సహించారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలోనిర్వహించిన తల్లికి వందనం పాదపూజ విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీఎడ్యుకేషనల్ ఆఫీసర్ టి.మహేశ్వరరావు, ఎంఈవోలు తిరుమలరాజు, బాలసుబ్రహ్మణ్యం, శేషాచల ఎస్‌బీఐ డైరెక్టర్ నారాయణబాబు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## 20న శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరీ దేవి మహోత్సవాలు

వరదయ్యపాలెం, జూన్ 8, ప్రభాతవార్త

వరదయ్యపాలెంలో జరగబోవు శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరీ దేవి మహోత్సవాలు ఈ నెల 20వ తేదీ నుంచి వైభవంగా నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు హాజరు కావాలని సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డికి ఆహ్వానం పలికామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని తెలిపారు. అదే రోజు రాత్రి 9:00 గంటల తర్వాత సింహవాహన, మహిషాసుర మర్ధిని రూపంలో గ్రామోత్సవం నిర్వహించనున్నామని తెలిపారు. అదేవిధంగా 21వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు వైభవోపేత వసంతోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహోత్సవాలలో భక్తజనులు పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని టీడీపీ క్లస్టర్ ఇంచార్జి, యాజమాన్యులు నిర్మల్ కుమార్, మాజీ దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్, బొప్పన మోహన, విశ్రాంత సప్తగిరి గ్రామీణ బ్యాంకు చీఫ్ మేనేజర్ మురళి, మాజీ వార్డ్ మెంబెర్ కల్లూరు మోహన్, పురోహితులు, గ్రామ పెద్దలు అమ్మవారి కరుణాకటాక్షాలు సర్వ జనులపై ప్రసరించుగాక అని ఆహ్వానితులు కోరారు.

## కళాకారుడు సోము ఉమాపతికి సన్మానం



తిరుపతి,జూన్ 8 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా 40 రోజులపాటు విద్యార్థులకు కళాకారులకు తన అనుభవంతో సంగీతం, నాటక రంగాలపై శిక్షణ ఇచ్చిన కళాకారులు సోము ఉమాపతిని జిల్లా గ్రంథాలయ కమిటీ సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక త్యాగరాజు మండపం వద్ద సోము ఉమాపతిని ఆత్మీయంగా సత్కరించారు. తమ కళాకారుడు సోము ఉమాపతి సంగీతం నాటక రంగంపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్,సభ్యులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి, పొన్నాల జేజిరెడ్డి, తులసి రామ్ నాయుడు, కే ప్రతాప్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, గాయకులు పద్మనాభం, రామకృష్ణారెడ్డి, మల్లారపు రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ నియామకాల్లో గడువు పెంపు



తిరుపతి విద్య జూన్ 8 ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ నెల 8వ తేదీతో ముగియనున్న ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును మరో వారం రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వైఎస్‌వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితర అధ్యాపక పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్లు విడుదలైన విషయం తెలిసిందే. ఈ నియామకాలకు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే సాంకేతిక, పరిపాలనా కారణాలతో పాటు మరికొంతమంది అభ్యర్థులు గడువు పొడిగించాలని కోరిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ మేరకు అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా జూన్ 15వ తేదీ వరకు తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని రిజిస్ట్రార్ తెలిపారు. అలాగే ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుల హార్డ్ కాపీలను సంబంధిత విశ్వవిద్యాలయాలకు జూన్ 22వ తేదీలోపు పంపించాలని సూచించారు. నిర్ణీత గడువు తర్వాత అందే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.ఎస్వీయూ అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తుల సమర్పణ, అర్హతలు, పోస్టుల వివరాలు, గడువు పొడిగింపుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రిక్రూట్‌మెంట్ పోర్టల్‌తో పాటు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరతను తీర్చడంతో పాటు ఉన్నత విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు పేర్కొంటున్నారు. గడువు పొడిగింపుతో మరింత మంది అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం లభించనుంది.

## ఎస్సీ, ఎస్టీ కాలనీల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టండి

- డీవీఎంసీ సమావేశంలో చైర్మన్‌కు సభ్యుడు గుత్తి త్యాగరాజు వినతి



వరదయ్యపాలెం, జూన్ 8, ప్రభాతవార్త

సూళ్లూరుపేట, ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరం నందు డీవీఎంసీ చైర్మన్, సూళ్లూరుపేట ఆర్‌డిఓ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. డివిజనల్ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ శాఖా అధికారులు పాల్గొన్నారు. జిల్లా మెంబెర్ అరవ పార్వతయ్య పలు అంశాలు సమావేశం దృష్టికి తీసుకురాగా, డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఇందులో వరదయ్యపాలెం మండలంలోని పలు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, స్మశాన వాటికలు, విద్యుత్ మోటార్లు తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డీవీఎంసీ సభ్యుడు గుత్తి త్యాగరాజు కోరారు. ఇందిరానగర్, కాంబాకం, రాచర్ల, పాండూరు కొత్త హరిజనవాడ, వెంకటేశ్వర గిరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో తాగునీటి కోసం కొత్త బోర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రామిరెడ్డిపాలెం, కలత్తూరు, చావాలి, మావిల్లపాడు, మిట్ట హరిజనవాడ, మరదవాడ ప్రాంతాల్లో రహదారులు, స్మశాన వాటికలకు దారులు ఏర్పాటు చేయాలని కోరారు. కాంబాకం హరిజనవాడకు స్మశాన భూమి కేటాయించాలని, కదూరు హరిజనవాడలో చెత్త నిర్వహణ సమస్యను పరిష్కరించాలని, బత్తలవల్లం పంచాయతీ పరిధిలోని విట్టయ్యపాలెం హరిజనవాడ స్మశానానికి వెళ్లే దారిలో పెరిగిన చెట్లను తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరానగర్‌లో పారిశుద్ధ్య పనులు నిర్వహించిన తుత్తుక నాగరాజు, తుత్తుక మునిభూషణలకు రూ.22 వేల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, తక్షణ చర్యలు తీసుకోవాలని గుత్తి త్యాగరాజు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన చైర్మన్ సమస్యలు పరిష్కారం చేసేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## మహిళలకు 33 శాతం ప్రాధాన్యత... ఆచరణలోను పాటించాల్సిన అవసరం

తిరుపతి(లీగల్), జూన్ 8 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహిళా రిజర్వేషన్ చట్టం అమలులోకి వచ్చినా, రాకపోయినా పార్టీ పరంగా మహిళలకు 33 శాతం ప్రాధాన్యత కల్పిస్తామని ప్రకటించడం స్వాగతించదగ్గ పరిణామం. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ చేసిన ఈ ప్రకటనకు మహిళా వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. అయితే రాజకీయాల్లో సామాజిక న్యాయం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, పదవుల కేటాయింపులోను ప్రతిభింబించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పార్టీకి లభించే శాసన మండలి, రాజ్యసభ వంటి కీలక అవకాశాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా నాయకత్వం తన చిత్తశుద్ధిని చాటుకునే అవకాశం ఉంటుంది. ఇటీవల రాష్ట్రం నుంచి రాజ్యసభకు నలుగురు సభ్యులను ఎంపిక చేసిన సందర్భంలో వారిలో కనీసం ఒక స్థానాన్ని మహిళకు కేటాయించి ఉంటే మహిళలకు 33 శాతం ప్రాధాన్యత అనే సందేశం మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలంటే కేవలం ఎన్నికల సమయంలో టికెట్లు ఇవ్వడం మాత్రమే కాకుండా, పార్టీ నిర్మాణం నుంచి శాసన సభలు, పార్లమెంట్, రాజ్యసభ వరకు అన్ని స్థాయిల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంటుంది. అప్పుడే సామాజిక న్యాయం అనే భావన మరింత అర్థవంతంగా మారుతుంది.

న మహిళలకు అవకాశాలు కల్పించాలనే సంకల్పం అభినందనీయం

అయితే ఆ సంకల్పం నిర్ణయాల్లో, పదవుల పంపిణీలో రాజకీయ ప్రాతినిధ్యంలో స్పష్టంగా కనిపించినప్పుడే అది సంపూర్ణ సామాజిక న్యాయంగా నిలుస్తుంది అనుటలో సందేహం లేదు.

## దివ్యాంగుల శాఖలో అవినీతి విచ్చలవిడి

- ఎడి వినోద్‌ను సస్పెండ్ చేయాలని కలెక్టరేట్ ఎదుట

దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా



చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త:

దివ్యాంగుల శాఖ ఎడి కార్యాలయంలో ఎడి వినోద్ విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, ఈ వ్యవహారంపై విచారించి సత్వరం ఆయనపై వేటు వేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. దివ్యాంగుల ఎడి కార్యాలయంలో భారీ అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దివ్యాంగులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగుల శాఖ ఎడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఏ ఒక్క పథకంను జిల్లాలో అమలు చేయకుండానే చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి రూ. కోటి వరకు స్వాహా చేశారని ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్‌ను ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఈ వ్యవహారంపై విచారించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఒక అధికారిని నియమించారని, అయితే ఆ అధికారి నాలుగు రోజులు విచారించి బదిలీ కావడంతో ఎడి వినోద్ విచారణలో వాస్తవలు చెప్పిన శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని వృద్ధాశ్రమంలో చేయని పనులు చేసినట్లు లెక్కలు రాసి రూ.5 లక్షలు స్వాహా చేశారని, డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట వున్న దివ్యాంగుల హాస్టల్‌లో 10 మంది విద్యార్థులు సైతం లేదని అయితే ఇక్కడ 50 మంది విద్యార్థులు వున్నట్లు దొంగ లెక్కలు రాసి లక్షల రూపాయలు స్వాహా చేశారని ఆరోపించారు. అలాగే దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.46 లక్షల గ్రాంట్ మంజూరు చేస్తే ఈ నిధులతో ఒక్క కార్యక్రమం సైతం చేపట్టకుండా చేపట్టినట్లు రికార్డులు సృష్టించి నిధులు స్వాహా చేశారన్నారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ సుమిత్‌కుమార్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ నిర్వహించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వికలాంగుల శాఖ ఎడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వికలాంగుల వద్దకు కలెక్టర్ సుమిత్‌కుమార్ వచ్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వికలాంగులు ఎడి వినోద్ అవినీతిపై ప్లకార్డులు చేతపట్టుకుని అతనిపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ వ్యవహారంపై విచారించి తగు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ సుమిత్‌కుమార్ వికలాంగులకు హామీ ఇచ్చారు.

## బైరెడ్డిపల్లిలో విఆర్వోల నిరసన

బైరెడ్డిపల్లి, జూన్ 8 ప్రభాతవార్త

కర్నూలు జిల్లాలో విఆర్వో మహ్మద్ హుసేన్ ఆత్మహత్యను ఖండిస్తూ సోమవారం బైరెడ్డిపల్లిలో విఆర్వోలు, విఆర్ఎలు నిరసన తెలిపారు. పనిఒత్తిడి కారణంగా హుసేన్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. విఆర్ఓలు, విఆర్ఎలపై పని ఒత్తిడి తగ్గించాలని అలాగే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ ప్రసన్నకుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గురివిరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి భరణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పని ఒత్తిడితో వీఆర్వో మృతికి నిరసన



సత్యవేడు, జూన్ 8 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం తహసీల్దార్ కార్యాలయంలో పని చేయురెవెన్యూ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కర్నూలు జిల్లా వెంకాయపల్లె రెవెన్యూ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి(వీఆర్వో) షేక్ మహ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ వీఆర్వో ఆత్మహత్యకు అధికారుల వైఖరే కారణమని సూసైడ్‌తానే రాసుకుని తనువు చాలించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక పక్క రీ సర్వే, మరో పక్క సెన్సెస్, మరో పక్క రోజువారి విధులు, మరో పక్క ఇప్పుడు ఎస్ఐఆర్(సర్) విధులు చేయాలని అధికారులు తీవ్ర ఒత్తిడి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాగే అధికారులు వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా పని చేసే ఉద్యోగులందరూ ఏకతాటి మీదకు వచ్చి ఆందోళన దిశగా ముందుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కలయివేన్ విక్రాంత్, జగదీష్, త్రివేణి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముద్దుకృష్ణమ విగ్రహా ఆవిష్కరణ

వడమాలపేట, జూన్ 8 ప్రభాతవార్త:

మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు విగ్రహ ఆవిష్కరణ మంగళవారం జరుగుతుందని చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ధనంజయలునాయుడు, పార్టీ అధ్యక్షుడు దాముయాదవ్ తెలిపారు. వడమాలపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ముద్దుకృష్ణమ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 80వ జయంతి సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మధ్యాహ్నం 12 గంటలకు ఆవిష్కరిస్తారని తెలిపారు. ముద్దు జయంతిని ఘనంగా నిర్వహించడానికి వడమాలపేట టీడీపీ నాయకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 టాపర్లకు కలెక్టర్ అభినందనలు..



..తిరుపతి విద్య జూన్ 8 ప్రభాత వార్త..

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 పరీక్షలో ఓపెన్ కేటగిరీలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన స్థానిక నారాయణ విద్యాసంస్థల విద్యార్థులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అభినందించారు.నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు, కోర్ డీన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెల్దుర్తి హర్షిత్ జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించి రాష్ట్ర టాపర్‌గా నిలవడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.అదేవిధంగా ఓపెన్ కేటగిరీలో మొదటి వెయ్యి ర్యాంకులలో ఐదు ర్యాంకులు సాధించడం, జిల్లా నుంచి వందకు పైగా విద్యార్థులు జాతీయ స్థాయి విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీలు వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ అందించిన అధ్యాపకులను కూడా కలెక్టర్ శాలువాలతో సత్కరించి అభినందించారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో అధ్యాపకులు ఫణీంద్ర చౌదరి, విజయ్‌కుమార్, వెంకట్ కిరణ్, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, డీన్లు వేణుగోపాల్, సురేష్, ప్రిన్సిపాల్ సుధాకర్, ఏజీఎం గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## యస్వీయూకు భారీగా అందిన ఆదాయపన్ను బకాయిలు..

..తిరుపతి విద్య, జూన్ 8 ప్రభాత వార్త..

యస్వీయూ కు భారత ప్రభుత్వ ఆదాయపన్ను శాఖ నుంచి రూ.1.21 కోట్ల ఆదాయపన్ను బకాయిలు సోమవారం విశ్వవిద్యాలయ ఖాతాలో జమయ్యాయి.యస్వీయూ పూర్వ విద్యార్థి, సుప్రసిద్ధ ఆడిటర్ డాక్టర్ ఫాల్గుణ్ కుమార్ గత రెండేళ్లుగా విశ్వవిద్యాలయానికి ఎలాంటి పారితోషికం తీసుకోకుండా ఆదాయపన్ను రిటర్నులను పరిశీలించి దాఖలు చేస్తున్నారు. ఆయన నిర్వహించిన ఆడిట్ ద్వారా గత ఐదేళ్లలో విశ్వవిద్యాలయం అదనంగా చెల్లించిన పన్ను మొత్తాలను తిరిగి రాబడుతున్నారు.ఇప్పటికే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1.03 కోట్ల ఆదాయపన్ను బకాయిలను విశ్వవిద్యాలయానికి రాబట్టగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మరో రూ.1.21 కోట్లను తిరిగి పొందడంలో కీలక పాత్ర పోషించారు.విశ్వవిద్యాలయం పట్ల డాక్టర్ ఫాల్గుణ్ కుమార్ చూపుతున్న నిబద్ధత, సేవాభావాన్ని ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు, రెక్టర్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ప్రశంసించారు.అలాగే ఆదాయపన్ను శాఖ నుంచి భవిష్యత్తులో రావాల్సిన బకాయిల అంచనాలు సిద్ధం చేయడంతో పాటు, విశ్వవిద్యాలయానికి రావాల్సిన ఇతర మొత్తాలను కూడా రాబట్టేందుకు సమగ్ర నివేదికను డాక్టర్ ఫాల్గుణ్ కుమార్ రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## పల్లంలో బస్సులు ఆపాలని... రోడ్డుపై బైఠాయింపు



ఏర్పేడు,జూన్ 8 ప్రభాతవార్త: మండలంలో అతి పెద్ద పంచాయతీ అయిన పల్లం వద్ద ఆర్‌టిసి బస్సులను ఆపాలంటూ గ్రామానికి చెందిన మహిళలు సోమవారం రోడ్డు కడ్డంగా బైఠాయించి తమ నిరసనను తెలిపారు.వెంకటగిరి నుంచి తిరుపతి వెళ్లె బస్సులు ఇక్కడ ఆపక పోవటంతో తిరుపతి, రేణిగుంట, ఏర్పేడు వెళ్ళు ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వారు తమ ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో అన్ని బస్సులను ఆపేవారని ప్రస్తుతం ఎందుకో ఆర్‌టిసి బస్సులను ఆపటం లేదన్నారు. తమ బాధను ఏ డిపో అధికారులకు విన్నవించుకోవాలో తెలియటం లేదన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనుమతించిన తరువాత బస్సులు ఆపటం లేదన్నారు.అయితే ప్రభుత్వం ఆర్‌టిసి సొమ్ములు చెల్లిస్తుందని మహిళలు ప్రయాణం వల్ల ఆర్‌టిసి కి ఎలాంటి నష్టం లేదన్నారు.ఈ గ్రామానికి చెందిన మహిళలు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్నామని బస్సులు ఆపకపోటంతో సకాలంలో చేరుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.ఇక్కడ నుంచి విద్యార్థులు కూడా ప్రతి రోజూ తిరుపతికి వెళుతుంటారని వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు.ఈ సమస్యనుప రిష్కరించాలని కోరారు.

## దేశం సుభిక్షంగా ఉండాలి




శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త: దేశం సుభిక్షంగా ఉండాలని ప్రజలు సుఖశాంతులతో తులతూగాలని, ముల్లోకాల్ని ఏలే భోళాశంకరుని నీడ ఎల్ల వేళల్లో జనాలపై ఉండాలని కోరుతూ సోమవారం రాత్రి నగర సంకీర్తనను సమరసత సేవా ఫౌండేషన్ సారథ్యంలో మూడు జిల్లాల మహిళలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శ్రీకాళహస్తీశ్వరాయం నుంచి నాలుగు మాడావీధుల్లో శ్రీరాముని పేరు స్మరిస్తూ, శివనామస్మరణ గావిస్తూ చేతిలో కాషాయం జెండాలను పట్టుకొని కాషాయ దుస్తులు ధరించి నగరసంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమాలను జిల్లాల కన్వీనర్లు వెంకట రమణారెడ్డి, నాగరాజు, గంగరాజు, వెంగళరెడ్డిల సారథ్యంలో నగరసంకీర్తన సాగింది. తరువాత ముగింపులో బిక్షాల గాలి గోపురం వద్ద ఆఖండ హారతిని నిర్వహించారు.

## కుక్ కం-హెల్పర్లకు శిక్షణ



శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాత వార్త: శ్రీకాళహస్తి జెడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాలలో కుక్ కమ్ హెల్పర్లకు పోషకాహార శిక్షణ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, టాటా ట్రస్ట్స్ సహకారంతో కుక్ కమ్ హెల్పర్లకు పోషకాహారం, ఆహార భద్రత, ఫోర్టిఫైడ్ ఆహార పదార్థాల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ1 ఆర్. భువనేశ్వరి, ఎంఈఓ2 ఎ. బాలయ్య, జెడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి. వెంకటయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం అత్యంత ముఖ్యమని వారు పేర్కొన్నారు. టాటా ట్రస్ట్స్ ప్రోగ్రామ్ అసోసియేట్లు వి. లక్ష్మి, వరలక్ష్మి ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, సమతుల ఆహారం, పోషకాహార లోపాలు, రక్తహీనత నివారణ, ఫోర్టిఫైడ్ బియ్యం, అయోడైజ్డ్ ఉప్పు వినియోగం, పరిశుభ్రత, ఆహార భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కుక్ కమ్ హెల్పర్లతో వంటల పోటీలు నిర్వహించారు. ఉత్తమంగా ప్రతిభ కనబరిచిన ఆరుగురు విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టల్స్‌లో మలాథిన్‌తో స్ప్రేయింగ్



నారాయణవనం, జూన్ 8 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పాలమంగళం దక్షణపుకండ్రగలోని ఎస్సీ బాలుర హాస్టల్, నారాయణవనం 2 హాస్టల్‌లో 25శాతం మలాథిన్ పౌడర్‌తో స్ప్రేయింగ్ ను స్థానిక డాక్టర్ దర్శిత్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పాఠశాలలు పునం ప్రారంభం కానున్న నేపధ్యంలో హాస్టల్స్ గదుల్లో దోమల నివారణకు ఈ ఫాగింగ్ చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ మోహన్‌బాబు, సిహెచ్‌ఓ హరినాథ్, హెల్త్ సూపర్‌వైజర్లు యశోద, వరలక్ష్మీ, హరిబాబు, వార్డెన్లు రమేష్‌బాబు, హరిబాబు, సిబ్బంది సుధాకర్, జయలక్ష్మి, ఐశ్వర్య, మహేశ్వరీ, ఆశా కార్యకర్తలు మహేశ్వరీ, అమ్ములు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై సమీక్ష సమావేశం



పులిచెర్ల, జూన్ 8 ప్రభాతవార్త: మండలంలోని కల్లూరు నందు నియోజకవర్గ స్థాయి ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించిన పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల, పులిచర్ల, సదుం మండ లాల క్లస్టర్ యూనిట్ బూత్ గ్రామ కమిటీ మండల కమిటీ సీనియర్ నాయకులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి జూన్ 15వ తారీకు నుంచి జూలై 15 తారీకు వరకు బిఎల్‌ఎలు క్షేత్రస్థాయిలో బిఎల్‌ఓలతో కలిసి ఇంటింటికి తిరిగి ఓట్లు చేర్పులు మార్పులు సంబంధించి సంబంధిత పత్రాలను సమర్పించి రసీదులను పొంది ఓటర్ లిస్ట్ మీద ప్రత్యేకమైన శ్రద్ధతో పనిని నిర్వర్తించాలని సూచించారు. బిఎల్‌ఎ లను సమన్వయం చేసే విధంగా క్లస్టర్ యూనిట్‌లు బాధ్యతగా తీసుకొని టెక్నికల్ సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలను తీర్చాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ మండల నాయకు లు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలు అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడు పదుల వయసులో ఉల్లాసంగా ఉత్సాహంగా!

పులిచెర్ల, జూన్ 8 ప్రభాతవార్త: మండలంలోని పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మదనపల్లెలో శ్రీకనకదాస చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ పరంధామ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమావేశం ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. అలనాటి విద్యార్థులు ఏడు పదుల వయసు దాటిన మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ తమ జీవన ప్రయాణంలో సాగుతున్న బంధాలు, బంధుత్వాలు, కుటుంబ బాధ్యతలు గురించి ముచ్చటించుకున్నారు. అలనాడు పాఠశాలలో ముచ్చట్లు, ఆటలు, గురువుల బోధన, ఇతర విషయాల గురించి ఆసక్తికరంగా చర్చించుకున్నారు. ఇలా ఉదయం నుంచి సాయంకాలం వరకు ఎంతో సంతోషంగా గడిపారు తమ మధుర జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణమయ్యారు. అలనాటి స్నేహితులు వెంకట ముని నాయుడు, వెంకటాచలం, ప్రముఖ రచయిత రాసాని వెంకట్రామయ్య, ప్రొఫెసర్ నరసింహా రెడ్డి. ఇతర స్నేహితులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పని చేయని...మనమిత్ర యాప్

### -పూజలు చేయించుకోకనే వెనుదిరిగిన భక్తులు- ప్రభుత్వం దృష్టి సారించాలి



పనిచేయని యాప్‌తో, క్యూలైన్లలో భక్తుల అవస్థలు

శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త: సోమవారం.ఉదయం రాహుకాల సమయంలో అభిషేకాలు,రాహేకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలన్న భావంతో వచ్చిన భక్తులకు సోమవారం ఉదయం చింతలే మిగిలాయి. కొత్త వ్యవస్థతో తిప్పలు తప్పలేదు. ఉదయం 5 నుంచి 'మన మిత్ర యాప్ పని చేయకపోగా కియోస్కతో సిబ్బంది తిప్పలు చోటు చేసుకున్నాయి. రాహుకాల సమయంలో ఆన్‌లైన్ పని చేయకపోవటంతో భక్తులు అసహనానికి గురయ్యారు. ఇక్కడ అందుబాటులో ఉన్న సిబ్బంది ఇది ప్రభుత్వ నిర్ణయం అంటూ చేతులెత్తేసారు. ఆప్‌లైన్‌లో రూ.500ల పూజల టిక్కెట్లు కేవలం గంటకు 200 మందికి మాత్రమే వస్తాయి. ఇక క్యూయోస్కోలో ఒక మనిషికి ఒక టిక్కెట్టు ఆనటంతో ఓ కుటుంబంలో నలుగురైదుగురు పూజలు జరిపించుకోవాలంటే వీలు లేక వెనుదిరిగారు. దాంతో భక్తుల మనోభావాలు దెబ్బతినటంతో వారి ఆవేశం హద్దులు దాటింది. అయితే అధికారులు మౌనం వహించగా, ధర్మకర్తల మండలి పత్తా లేదు.

**శివభక్తులకు ఆన్ లైన్ కష్టాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వస్తున్న శివభక్తులకు 'ఆన్‌లైన్ కష్టాలు' తప్పటం లేదు. అయితే భక్తుల నుంచి తిరుగుబాటు రాకుండా ఆలయాధి కారులకు సదుపాయాల కల్పన ఆప్‌లైన్ ఏర్పాటు తిప్పలు తప్పటం లేదు. ఇక శివయ్యకు ఆదాయాలకు గండి పడుతుంది. ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు రూ.5వేలు, రూ.2500ల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు వస్తున్నారు. అయితే ఆన్‌లైన్ తిప్పలతో ఏదో ఒకటిక్కెట్టు అంటూ వెళుతున్నారు. దాంతో శివయ్య ఆదాయానికి గండిపడుతుంది. గత వారం రోజులుగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. మూడు రోజులుగా తండోపతండాలుగా భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన తరువాత కానీ వారికి ఇక్కడ అన్‌లైన్‌సేవలని తెలియటం లేదు. అయితే ఆన్‌లైన్ చేసిన తరువాత సర్వర్ల సమస్యలతో సిబ్బందికి ముచ్చెమటలు పడుతుంది. తిరుమలలో కూడా ఆన్ లైన్ విధానమే ఉంది, అయితే ఇక్కడ ఆప్‌లైన్ సేవలు కూడా ఉన్నాయి.

**అవగాహన లేక తిప్పలు:**

ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ముందుగా భక్తులకు అవగాహనకల్పించాల్సి ఉంది. అయితే ప్రభుత్వం ఎలాంటి ప్రచారం లేకనే హఠాత్తుగా అన్‌లైన్ సేవలంటూ ప్రకటించారు. వచ్చే భక్తులకు ఈ విషయం తెలియదు. ఇక్కడ వచ్చిన తరువాత భక్తులు ఆలయ సిబ్బందిని సంప్రదిస్తున్నారు. వారు భక్తుల సెల్‌ఫోన్‌లో మన మిత్ర యాప్ లేక కియోస్కో యంత్రాల ద్వారా బుకింగ్ చేస్తున్నారు. ఈ ప్రక్రియకు కనీసం ఐదు నుంచి 7నిముషాలు పడుతుంది. దాంతో భక్తులు అసహనానికి గురౌతున్నారు. ఇక అంత సమయం నిలబడటానికి ఓపిక లేని వారు సేవలకు స్వస్తి చెప్పి సర్వదర్శనం చేసుకుంటున్నారు. సర్వర్ డౌన్ అయితే ఆప్‌లైన్ సేవలదించుటకు నిర్ణయం తీసుకునేందుకు కనీసం గంట పడుతుంది. ఈ సమయంలో భక్తులు తీవ్ర అసహనానికి గురై తిరుబడుతున్నారు.

**శివయ్య ఆదాయాలకు గండి:**

ఇక శ్రీకాళహస్తీశ్వరుని ఆదాయాలకు గండిపడుతుంది. భక్తులు ప్రత్యేకపూజలు, విఐపి టిక్కెట్లు రూ.5వేలు, రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేయటానికి వస్తున్నారు. అయితే ఇక్కడ సెల్ ఫోన్లో తగినంత మొత్తం లేకపోవటం, ఆన్‌లైన్ కావటంతో రూ.500, రూ.750ల టిక్కెట్లు కొనుగోలు చేస్తున్నారు.దాంతో శివయ్య ఆదాయాలకు భారీగా గండి పడుతుంది. ప్రభుత్వం దశల వారిగా పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయమంటే దేవాదాయశాఖ కమిషనర్ అత్యూత్సాహంతో అన్ని సేవలను ఆన్‌లైన్ చేయటంతో భక్తులకు తిప్పలు తప్పటం లేదు.

## ప్రజల సంక్షేమం కోసం పాటు పడండి...నాదేండ్ల సూచనలు



శ్రీకాళహస్తి, జూన్ 8 ప్రభాతవార్త: నిరుపేదల అభ్యున్నతి కోసం జనసేన పార్టీ ఆవిర్భవించింది. జనసేన నాయకుడు పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ పార్టీ కోసం పాటు పడుతున్నారు.వారి ఆశయాల సాధనకు మనమందరం కలసికట్టుగా పని చేయాలని పిఏసి కమిటి చైర్మెన్ నాదేండ్ల మనోహర్ సూచించారు. శ్రీకాళహస్తిలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానించటానికి కలసిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌కొట్టె సాయి ప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యుడు పగడాల మురళిలు ఆయన్ను కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాదేండ్ల మనోహర్ పార్టీ కార్యాలయానికి సంబంధించి సూచిస్తూ ప్రజల సంక్షేమం కోసం,కార్యకర్తల అభివృద్ధి కోసం పాటు పడాలని సూచించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయ చైర్మెన్‌గా, జనసేన ప్రతినిధి తాను తీసుకుంటున్న సంస్కరణలకు సంబంధించి వివరించారు.

## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి



శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సేవలో సోమవారం రాష్ట్ర హైకోర్టుజడ్జి ఆర్.రఘు నందన రావు కుటుంబసమేతంగా హాజరై పూజలు జరుపుకున్నారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు సారథ్యంలో ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్‌ఓ రవిల పర్యవేక్షణలో వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో పాటు వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ బికె వెంకటేశులుతో పాటు తిరుపతి జిల్లా ప్రోటోకాల్ జడ్జి గురునాధం, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి స్థానిక కోర్టు ప్రోటోకాల్ ఆఫీసర్ రవి ఉన్నారు. ఏర్పాట్లును టెంపుల్‌ఇన్స్ పక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు

## వాయులింగేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎంఎల్‌ఏ



శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో సోమవారం ఉరవ కొండ మాజీ శాసన సభ్యుడు ఎల్లారెడ్డి విశ్వేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులో పూజలు జరిపించుకున్నారు. వారికి వైకాపా విద్యా విభాగం అధ్యక్షుడు బంగారు దిలీప్ సారథ్యంలో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయనతో పాటు ఆయన తనయుడు ప్రణయ్‌రెడ్డి ఉన్నారు. స్వాగతం పలికిన వారిలో బంగారు దిలీప్, సాయి, నవీన్ సాయి,పవన్ తదితరులు ఉన్నారు.

## ఏర్పేడులో యథేచ్ఛగా బ్లాక్ మద్యం దందా!

### -వినాయక వైన్ షాప్‌పై ఆరోపణలు

ఏర్పేడు, జూన్ 8 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం సదాశివపురం సమీపంలో ఉన్న వినాయక వైన్ షాప్‌లో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం షాపులో విక్రయించాల్సిన మద్యం, బీర్లను సాయంత్రం అయ్యేసరికి బయట బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం విక్రయించాలి. కానీ ఇక్కడ రాత్రి సమయంలో, షాపు మూసివేసిన తర్వాత కూడా బీరు, లిక్కర్ బాటిళ్లను బ్లాక్ లో రెట్టింపు ధరలకు అమ్ముతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఉదయం షాపులో ఉన్న స్టాక్‌ను లెక్కల్లో చూపించకుండా సాయంత్రానికి బయటకు తరలించి అక్రమంగా అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా ఎక్సైజ్, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక వైన్ షాప్ యాజమాన్యంతో కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి!



ఏర్పేడు, జూన్ 8 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం మాధవమాల గ్రామంలో సోమవారం విషాదం చోటు చేసుకుంది. ఓ రైతు పొలాలకు అమర్చుకున్న విద్యుత్ లైన్ గ్రామానికి చెందిన ఓ మహిళ పాలిట యమపాశంగా మారింది. మాధవ మాల గ్రామంలో ఓ రైతు తన పంట పొలాలను అడవి పందుల నుంచి రక్షణ కోరకు విద్యుత్ లైన్‌ను అమర్చుకున్నారు. సోమవారం వేకువ జామున తమ పంట పొలాల వద్ద వెళుతున్న దళిత వాడకు చెందిన గురవమ్మ అనే మహిళకు అక్కడ విద్యుత్ లైన్ అమర్చిన విషయం తెలియదు. ఆమె పొలం గట్ల మీదను వెళుతుండగా విద్యుత్ వైర్లు తగిలి ఆమె విద్యుత్‌షాక్‌కు గురై అక్కడి కక్కడే మృతి చెందింది. దాంతో ఆ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### 'సర్'ను సద్వినియోగం చేసుకోవాలి...

## పార్టీ ఓట్లను కాపాడుకోవాలి



ఏర్పేడు,జూన్ 8 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సర్'ను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు అధ్యక్షతన మండల పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండలంలో పెద్ద ఎత్తున ఓటర్ల పేర్ల పరిశీలన కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా బిఎల్‌ఓలు ఇంటి వద్దకు వచ్చినపుడు ఆయా ప్రాంతాల్లో కార్యకర్తలు దగ్గరుండి తమ ప్రాంత ఓటర్ల పేర్లను పరిశీలించుకోవాలన్నారు. ముఖ్యంగా కూటమి మద్దతు దార్ల ఓట్లను తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలపై ప్రతి కార్యకర్త అవగాహన కల్గి ఉండాలని సూచించారు.ఏర్పేడు మండలం ఆది నుంచి తెలుగుదేశం పార్టీకి పునాదిగా ఉంది. కాబట్టి దానిని కాపాడుకోవాలన్నారు.ఈ శిక్షణలో పలు అంశాలకు సంబంధించి ఉమ్మడి చిత్తూరుజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి,మాజీ జడ్పిటిసి పేరం ధనంజయులు నాయుడు సీనియర్‌నాయకులు శివశంకర్‌రెడ్డి, మోహన్‌నాయుడు,పొన్నారావు, సూరి నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి రాఘవేంద్ర, కృష్ణమొదలియార్, యూనిట్‌బూత్,గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిమున్సిపాలిటిలో యోగా సాధన



శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం అంతర్జాతీయ యోగా సాధన కార్యక్రమాలను నిర్వహిం చారు. మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ అధ్యక్షతన యోగా సాధన కార్యక్ర మాలు నిర్వహించారు. స్వతహాగా యోగా సాధన చేసే ఆయన తన సిబ్బందికి కూడా శిక్షణ ఇవ్వటం జరిగింది. పలు ఆసనాలను సాధన చేయించారు.ఈ కార్యక్రమాలు ఈ నెల 21 వరకు ప్రతి రోజూ నిర్వహించబడుతుందని కమిషనర్ వివరించారు. సిబ్బంది మాత్రమేకాదని యువకులు విద్యార్థులు కూడా పాల్గొన వచ్చునని కమిషనర్ భవాని ప్రసాద్ తెలిపారు.

## మంచినీటి సమస్య పరిష్కారం



శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోని ఏనుగులగుంట ప్రాంతవాసుల నీటి సమస్యపై జనసేన పార్టీ నాయకులు జయప్రకాష్ సోమవారం స్పందించి పరిష్కరించారు ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం లోని ఏనుగుల గుంట ప్రాంతంలో మునిసిపాలిటీ మోటర్ రిపేర్ కారణంగా అక్కడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మంచి నీటి కోసం 2 కిలో మీటర్లు వెళ్ళి బిందెలతో మోసుకురావలసి వస్తోంది. తాము ఆ ప్రాంతంలో పర్యటించినపుడు అక్కడి మహిళలు నీటి కోసం పడుతోన్న కష్టం తమని తీవ్రంగా కలచివేసిందని, వెంటనే మునిసిపల్ అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా చూపడం జరిగిందన్నారు. మోటార్ను రిపేరు చేయించి మంచినీటి సమస్యకు చెక్ పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయప్రకాష్, కుమార్, మహేష్, డిల్లీ, రఘు. చైతన్య, రాఘవ, చిరంజీవి, నారాయణ, లీలాధర్ తదితరులు పాల్గొన్నారు

## డీజిల్ గోల్ మాల్ జరిగిందనేది అవాస్తవం!



తొట్టంబేడు, జూన్ 8 ప్రభాతవార్త: డీజిల్ గోల్ మాల్ జరిగిందనేది అవాస్తవమని, ఇంటి పన్నులకు సంబంధించిన నగదు చెల్లింపులు అన్ని ఆన్లైన్లోనే జరుగుతున్నాయని తొట్టంబేడు పంచాయతీ కార్యదర్శి హరిప్రియ అన్నారు. తొట్టంబేడు పంచాయితీ పరిధిలోని సచివాలయం2లో డీజిల్‌లో గోల్ మాల్, ఇంటి పన్నులు వసూల్లో మామూళ్ల దందా అంటూ పలు వార్త పత్రికల్లో కథనాలు ప్రచురించారు. వార్త కథనాలపై తొట్టంబేడు మండల ఎంపీడీవో సురేంద్ర నాథ్ ఆదేశాల మేరకు తొట్టంబేడు పంచాయతీ కార్యదర్శి హరిప్రియ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో పంచాయతీ కార్యదర్శి హరిప్రియ మాట్లాడుతూ తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని సచివాలయం 2లో చెత్త సేకరణకు వెళ్లే ట్రాక్టర్ డీజిల్ కోసం తాను హరీష్ కు రు.1000 ఫోన్ పే ద్వారా పంపించడం జరిగిందన్నారు. రూ. 1000 రూపాయల నగదుకు డీజిల్ తీసుకొచ్చి ట్రాక్టర్ కు పట్టడం జరిగింద న్నారు. 500 రూపాయలకు మాత్రమే డీజల్ పట్టి 500 రూపాయలు పారిశుధ్య కార్మికులు స్వాహా చేశారని చెప్పడం అవాస్తవమన్నారు. దానికి సంబంధించిన అసలు బిల్లు తమ వద్ద ఉందని స్పష్టం చేశారు. వార్త కథనాలు ప్రచురించేటప్పుడు పాత్రికేయులు అధికారుల వివరణ కూడా తీసుకుంటే వాస్తవాలు ఏంటో తెలుస్తాయని మా వైపు నుంచి ఏం జరుగుతుందో కూడా చెప్తామని అన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

కేవీబీ పురం,జూన్ 8 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని సీఐటీయూ ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ళ తరబడి మధ్యాహ్నం భోజనకార్మికులు ఇదే వృత్తిని నమ్ముకుని జీవిస్తుంటే ప్రభుత్వం వారి దగ్గర పెట్టి చాకిరీ చేసుకుంటున్నదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి వారికి నెలకు 10 వేలు వేతనం చెల్లించి మెను ప్రకారం నిత్యావసర ధరలు పెరిగినందున విద్యార్థుల వంట ఖర్చులకు మొత్తాన్ని కూడా పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆందోళనలో పాల్గొనండి సీపీఎం పిలుపు

కేవీబీ పురం, జూన్ 8 ప్రభాతవార్త: పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నిత్యావసర వస్తువుల ధరలకు పెంపునకు వ్యతిరేకంగా నేడు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దాసరి జనార్ధన్, కేవీబీపురం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజులు పిలుపునిచ్చారు. సోమవారం కేవీబీ పురంలో ధరలు పెరుగుదలపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలైన సందర్భంగా విజయోత్సవ సభలు జరుపుకుంటున్న కూటమి నాయకులు ఈ 12 ఏళ్ళ కాలంలో ప్రజలపై విపరీతంగా నిత్యావసర ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. నేడు జిల్లా వ్యాప్తంగా జరిగే ఆందోళనలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కన్నమ్మ,నాగయ్య, గిరి, నాగమ్మ, నీలావతి, గోవర్ధన్, వెంకటేష్, మంగమ్మ, ప్రసాద్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## చింతకాయల విజయ్‌ని కలసిన...యాచేంద్ర నాయుడు



నాగలాపురం,జూన్ 8 ప్రభాతవార్త: రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్‌ని తిరుపతి పార్లమెంట్ ఐ టీడీపీ అధ్యక్షుడు పత్తిపాటి యాచేంద్రనాయుడు కలిశారు. కొత్తగా రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన చింతకాయల విజయ్‌ని విజయవాడలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా చింతకాయల విజయ్‌కు పుష్పగుచం అందించి శాలువతో సత్కరించి అభినందనలు తెలుపుతూ మరెన్నో ఉన్నత స్థాయి పదవులుకు ఎదగాలని తెలియజేశారు. యాచేంద్రనాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తన రాజకీయ అనుభవం, పరిపాలనతో రాష్ట్రానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు.